


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 5 | ది. 1-4-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 5 | Date : 1-4-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |

## మేడ్ ఇన్ అమరావతి క్వాంటం హార్డ్ వేర్ లక్ష్యం

- క్వాంటం అప్లికేషన్లతో ఏపీకే తొలి ప్రయోజనాలు
- ఏప్రిల్ 14న దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ రాజధానిలో ప్రారంభం
- క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకో సిస్టం రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మార్చి 31 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ దేశానికి ఓ నూతన దిశను అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను తొలిగా అందిపుచ్చుకుని ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి ప్రగతి ప్రేరకంగా మారుతుందని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటం వ్యాలీ క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్ డీఓ, నేవల్ సైన్స్ టెక్నాలాజికల్ లేబొరేటరీ, బార్క్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. క్యూబిట్ ఫోర్స్, క్యూబీట్స్, క్వాంటం ఏఐ గ్లోబల్, క్యూపిఐ ఏఐ, ఆటోమియోనిక్స్ , తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ సత్యనారాయణ హాజరయ్యారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి క్వాంటం కంప్యూటర్ పరికరాల తయారీ కంపెనీలు, క్రయోజనిక్స్, ఫోటోనిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులు సైతం హాజరయ్యారు. వారిని ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తూ.. రెండేళ్లలో దేశీయంగా క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి దిశగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. త్వరలో సిద్ధం కానున్న ఏక్యూవీ నుంచి క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు, ఇతర హార్డ్ వేర్ ఉత్పత్తి, అల్గారిథమ్స్ రూపకల్పన వంటివి చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటం హబ్స్ లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయ్యింది. అమరావతి క్వాంటం వ్యాలీలో దీనికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు హార్డ్ వేర్, ఎకోసిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్ ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన చేపట్టాలని సమావేశంలో చర్చించారు. మేడ్ ఇన్ అమరావతి క్వాంటం కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయాలని సూచించారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఇప్పటికే క్వాంటం టెక్నాలజీ ప్రయాణాన్ని ప్రారంభించిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విజయవాడలోని మేధా టవర్స్ లో ఇప్పటికే తాత్కాలికంగా క్వాంటం కంప్యూటింగ్ మిషన్ కార్యాలయం కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయని వివరించారు.

**ఏపీకే క్వాంటం తొలి ప్రయోజనాలు..** మూడు దశాబ్దాల క్రితం ఐటీని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ గా అందిపుచ్చుకుంటున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గతంలో ఐటీలో నిపుణుల్ని తయారుచేయడానికి ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్నామని... ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని అందిపుచ్చుకునేలా నిపుణులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వైసర్, ఐబీఎం లాంటి సంస్థల సహకారంతో యువతకు క్వాంటంలో నైపుణ్యాలు పెంచుతున్నామన్నారు. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటా సేకరించటంతో పాటు రియల్ టైమ్ లో నిర్ణయాలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందాల్సి ఉందన్నారు. ఆధునిక టెక్నాలజీలను తొలిగా అందిపుచ్చుకున్న వారికే ఎప్పుడూ ప్రయోజనాలు దక్కుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐటీ ద్వారా హైదరాబాద్ నాలెడ్జి ఎకానమీగా మారిందని తద్వారా సేవల రంగం పెరిగి దేశానికి ప్రయోజనం కలుగుతోందన్నారు. భవిష్యత్తు అంతా ఇక క్వాంటం కంప్యూటింగ్‌దేనని జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యానికి అనుగుణంగా ఏక్యూవీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్ టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు అవుతోందని సీఎం వివరించారు. రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో పాటు ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు స్టార్టప్‌లకు కూడా అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. క్వాంటం హార్డ్ వేర్ దిగుమతి కాకుండా ఇక్కడే తయారు చేసుకోవాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియచేశారు. క్వాంటం పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకునేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట

### 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ



**విజయవాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న ఈ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, కల్యాణ్ స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. వివరాల్లోకి వెళితే... రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

## ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత రేపే లోక్‌సభలో కీలక బిల్లు

**న్యూఢిల్లీ,మార్చి 31 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకోనుంది. 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు 2026'ను రేపు (ఏప్రిల్ 1) బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లు ద్వారా 2014 నాటి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణ చేసి, రాష్ట్ర నూతన రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చనున్నారు. ఈ బిల్లు ద్వారా పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5, సబ్-సెక్షన్ (2)కు సవరణ చేయనున్నారు. ప్రస్తుతం ఈ సెక్షన్‌లో ఉన్న... 'రాష్ట్రానికి ఒక కొత్త రాజధాని ఉంటుంది' అనే వాక్యం స్థానంలో 'అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది' అని చేర్చనున్నారు. అంతేకాకుండా, 'అమరావతి' అనే పదంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014 ప్రకారం నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలు కూడా కలిసి ఉంటాయని ఈ సవరణలో స్పష్టంగా వివరించనున్నారు. ఈ సవరణ జూన్ 2, 2024 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా పరిగణించనున్నట్లు బిల్లులో పేర్కొనడం గమనార్హం. రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని ఏకైక రాజధానిగా నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా, మార్చి 28న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5ను సవరించి 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలని ఆ తీర్మానంలో కేంద్రాన్ని కోరింది.

## అధికారుల పనితీరును ఇకపై నేరుగా ప్రజలకే చెబుతా

- పరిపాలనలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తాం
- ఉద్యోగుల పనితీరును మెరుగుపరిచేందుకు శిక్షణ కేంద్రాలు
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించిన ముఖ్యమంత్రి



**అమరావతి,మార్చి 31 (వార్తాప్రభ) :** పరిపాలనలో ఎలాంటి లోపాలు.. అధికారుల పనితీరులో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇకపై ఉన్నతస్థాయి ఉద్యోగులు మొదలుకుని... క్షేత్ర స్థాయిలో పని చేసే ఉద్యోగులందరి పనితీరును ఎప్పటికప్పుడు బేరీజు వేస్తామని చెప్పారు. పనితీరు బాగున్న అధికారులను మరింత ప్రోత్సహిస్తామని... పనితీరు సరిగా లేని వారిని గాడిలో పెడతామని.. అప్పటికీ మారకుంటే నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఇకపై జిల్లాల పర్యటనకు వెళ్లే సందర్భంలో వివిధ శాఖల పనితీరును నేరుగా పరిశీలిస్తానని వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రభుత్వం చాలా మంచి కార్యక్రమాలు చేపడుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. వీటిని సమర్ధవంతంగా అమలు చేయడాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటూనే... వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడాన్ని కూడా అంతే ప్రాధాన్యతగా తీసుకోవాలి. జిల్లాల్లోని పరిపాలనా యంత్రాంగం కూడా సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలి. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడమే కాకుండా... ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను, అభివృద్ధిని ప్రజలకు అర్ధమయ్యేలా చెప్పాలి. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్ల సేవలు వినియోగించుకోవాలి. ఇకపై నేను జిల్లాల పర్యటనలకు వెళ్లిన సందర్భాల్లో పరిస్థితిని బట్టి ఆకస్మిక తనిఖీలు చేస్తాను. శాఖల పనితీరును.. అధికారులు, ఉద్యోగుల పనితీరును కూడా క్షేత్ర స్థాయిలోనే విశ్లేషిస్తా. ప్రజలకు వాస్తవాలను స్వయంగా నేనే వివరిస్తాను. ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందనే విషయం ప్రజలకు అర్థం కావాలి. అధికారులు, ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించుకునేలా చూస్తాం. ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏమైనా సాంకేతిక, పరిపాలనా పరమైన ఇబ్బందులుంటే వాటిని తొలగించాలి. ఉద్యోగుల పనితీరును మెరుగుపరిచేలా.. వారికి అవసరమైన శిక్షణ ఇస్తాం. ఈ మేరకు అమరావతిలో రాష్ట్రస్థాయి శిక్షణ కేంద్రాన్ని, వివిధ ప్రాంతాల్లో జోనల్ వారీగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**కుల ధృవీకరణ పత్రాల జారీలో లోటుపాట్లను సరిదిద్దాలి..** "ప్రభుత్వం అందించే ప్రతి సేవలో ప్రజా కోణం అనేది మరిచిపోకూడదు. మనం అందించే సేవలు ప్రజలకు చేరువ కావడంతోపాటు... వారిని సంతృప్తి పరిచేలా చూడాలి. ప్రభుత్వం మన కోసం ఉంది.. మనకు అండగా నిలిచేందుకు ఉంది అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించేలా ఉద్యోగులు విధులు నిర్వర్తించాలి.

## శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధుల బృందం

### - పెట్టుబడి అవకాశాల పరిశీలన






**తిరుపతి,మార్చి 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన ఐదుగురు వ్యాపార ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. తైవాన్ నాన్-వోవెన్ ఫాబ్రిక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (టిఎన్ఎఫ్ఏ) సంస్థ చైర్మన్ షెల్లీ చియన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు.పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌళిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ తయారీరంగ పరిశ్రమలకు గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్ తో కలిసి ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని వారి దృష్టికి తెచ్చారు. వీరి పర్యటన చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది శ్రీసిటీ, తైవాన్ మధ్య ఆర్థిక, వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ప్రణాళికాబద్ధ అభివృద్ధి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రో-యాక్టివ్ దృక్పథాన్ని ప్రశంసించిన షెల్లీ చియన్, శ్రీసిటీ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అద్భుతమని కొనియాడారు. తమ పెట్టుబడులకు శ్రీసిటీ అనువైన కేంద్రంగా భావిస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటు కోసం తప్పక పరిశీలిస్తామని తెలిపారు.పర్యటనలో భాగంగా, తైవాన్ ప్రతినిధులు శ్రీసిటీ అధికారులతో పరస్పర చర్చలు జరిపారు. పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతుల విస్తరణ, ఇతర వ్యాపార అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను నేరుగా వీక్షించారు. తైవాన్ బృందంతో పాటు ఇన్వెస్ట్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి ప్రతినిధులు పర్యటనలో పాల్గొన్నారు.

**ప్రకటన**

**IN THE COURT OF HON'BLE II ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION) At : Vijayawada**
**I.P.No.60/2025**

Between:
**Konda Vijaya Swaroop,**
S/o.K.Krishna Murthy,
D.No.6-19-23,Gunnabattula Atchaiah Street,Kothapet,
Vijayawada-520001.-- **Petitioner**
And
**1.KILARI SRINIVASA RAO,**
S/o.Gopaiah,D.No.11-36-14,
Bhavannarayana Street,
Vijayawada-520001,NTR District.
**2.KALLA VENKATA DANA KARNA**
S/o.Apparao,D.No.11-24-96,
Bhavannarayana Street,
One Town,Vijayawada-520001.
NTR District --- **Respondents**

పై నెంబరు పిటీషన్‌లోని 6,7 రెస్పాండెంట్లు అయిన మీరు పైన ఉదహరించిన శ్రీ కోర్టు వారి నుండి అనేక సార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది॥20-04-2026 వతేదీకి వాయిదా వేసి యున్నారు.కావున ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకి పై కోర్టు వారి ఎదుట స్వయముగా కాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారము మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది :20-04-2026

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, పి.ఎస్.టి. వెంకటేశ్వర్లు,
అడ్వకేట్స్, పిటీషనరుతరుపు న్యాయవాది,
డోరు నెం.23-2-1,సత్యనారాయణపురం,
విజయవాడ-11, సెల్: 9392114922

## ఫ్లాగ్ షిప్ ప్రాజెక్ట్ జ్ఞానభూమికి ప్రతిష్టాత్మకమైన "ప్లాటినం అవార్డు"

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్య వేణి వెల్లడి






**అమరావతి,మార్చి 31 (వార్తాప్రభ) :** ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ జ్ఞానభూమికి సోషల్ జస్టిస్ కేటగిరీలో ప్రతిష్టాత్మక ప్లాటినమ్ అవార్డు ను ఎస్.కె.ఓ.సి.హెచ్. జ్యూరీ అందజేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్య వేణి మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకత్వమే కారణమన్నారు. టెక్నాలజీ ఆధారిత పాలనపై ఆయన చూపుతున్న కట్టుబాటు రాష్ట్రంలో ఎన్నో మార్పులకు ప్రేరణగా నిలుస్తోందన్నారు. జ్ఞానభూమి ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు స్పష్టతతో, సమర్థవంతంగా, సమయానికి స్కాలర్‌షిప్‌లు మరియు విద్యా ప్రయోజనాలు అందించేలా రూపొందించబడిందన్నారు. ప్రస్తుతం, ఈ వేదిక ద్వారా 38 లక్షలకుపైగా లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారన్నారు. సంవత్సరానికి సుమారు ?7,329 కోట్లు స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో పంపిణీ అవుతున్నాయన్నారు. ఇది అనేక శాఖలు, విశ్వవిద్యాలయాలు, వేలాది కళాశాల లను అనుసంధానిస్తూ, సమగ్ర మరియు డేటా ఆధారిత పాలనకు ఆదర్శంగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. జ్ఞానభూమికి తోడుగా, జె.ఎన్.బి.నివాస్ అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా సంక్షేమ హాస్టళ్లు మరియు నివాస విద్యాసంస్థలపై పారదర్శకత, బాధ్యత మరియు రియల్-టైమ్ మానిటరింగ్ ను అందిస్తున్నామన్నారు. ఈ గుర్తింపు కేవలం ఒక అవార్డు మాత్రమే కాదు---ఇది మా సామాజిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి కృషి, అంకితభావం మరియు జట్టు భావనకు నిదర్శనమ న్నారు. ఈ సందర్భంగా సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయులు స్వామి కి, అలాగే తమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ ల నిరంతర మార్గదర్శకత్వాములో ముందుకు వెళుతున్నట్లు డైరెక్టర్ లావణ్య వేణి తెలిపారు. అలాగే ఈ విజయానికి పునాది అయిన తమ అధికారులు, సాంకేతిక బృందాలు మరియు భాగస్వామ్య సంస్థల సహకారం గొప్పదని వారు తెలిపారు. తమ జ్ఞానభూమిను మరింత బలోపేతం చేస్తూ, ప్రతి విద్యార్థిని పారదర్శక, సమగ్ర మరియు సాంకేతిక ఆధారిత పాలన ద్వారా శక్తివంతం చేయడం మా లక్ష్యంగా ముందుకు సాగుతున్న మని వారు తెలిపారు.

## డివిజన్ ఆఫీసులో ఏర్పాటు చేయాలి



**తిరువూరు,మార్చి 31 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు విలేకరుల గత వైసిపి ప్రభుత్వం లో తిరువూరు డివిజన్ గా ఏర్పడింది కానీ ఒక రెవిన్యూ డివిజన్ కార్యాలయం తప్ప డివిజన్ కు సంబంధించిన ఏ కార్యాలయానికి నోచుకోలేదు ఈరోజు కూడా ఆర్ టి ఓ ఆఫీస్ కి ప్రజలు పనులపై వెళ్ళాలంటే గన్నవరం వెళ్లి పనులు చేయించుకోవాల్సిన దుస్థితి రెవెన్యూ డివిజన్ పంచాయతీ రాజ్ ఏసీబీ కార్యాలయం డివిజన్ కు సంబంధించిన ఆఫీసులు ఏర్పాటు చేయాలి రెవిన్యూ డివిజన్ ఆఫీసులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి ఏర్పడింది కూటమి నాయకుల ఆధిపత్య పోరులో ప్రజల నలిగిపోతున్నారు ఏ విధమైన సంక్షేమ పథకాలకు నోచుకో లేని పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా కూటమిలో ఉన్న నాయకులు ఆధిపత్య పోరు పక్కనపెట్టి ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఈ డివిజన్ కు రావలసిన ఆఫీసులు అన్నిటిని తరలించడానికి ప్రయత్నాలు చేసి ఆఫీసు రప్పించాలి అంతేకానీ వర్గపోరుతో నియోజకవర్గ అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచవద్దని నాయకులకు మనవి చేస్తున్నాం ముఖ్యంగా గంపలగూడెం వెనగడప కట్లేరు బ్రిడ్జి కూలిపోయి పది సంవత్సరాలు పూర్తవుతుంది వర్షాకాలం వస్తే 20 గ్రామాల ప్రజలు రాకపోకలు లేక ఇబ్బందులు గురవుతున్నారు ఇప్పటికైనా కూటమి నాయకుల స్పందించి కట్లేరు వంతెన పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో గంపలగూడెం తిరువూరు మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు ప్రకాష్ రావు పాల్గొన్నారు

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోండి ఎంపీపీ



**తిరువూరు,మార్చి 31 (వార్తాప్రభ) :** తిరువూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గద్దల భారతి ఆవేదన నేను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిని ఎస్సీ మాదిగ కులానికి సంబంధించిన దానినని మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు నాకు తెలవకుండా నన్ను పిలవకుండా అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నా పదవిని నన్ను అవమాన పరుస్తున్నారు ముఖ్యంగా ఆర్ అండ్ బి ఖవ నవ మహిళా అధికారులైనప్పటికీ నేను సాటి మహిళా ఎంపీపీ అయినా నన్ను మండలంలో జరుగుతున్న తారు రోడ్ల శంకుస్థాపనకు ఫోటో కాల్ ప్రకారం పిలవకుండా వారి ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తున్నారు ఎందుకు అధికారులు నాపై వివక్షత చూపుతున్నారు ప్రోటోకాల్ పాటించకుండా నాకు ఆహ్వానం పంపకుండా నన్ను అవమానపరిచిన అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గద్దల భారతి ఎంపీపీ డిమాండ్ చేశారు

## చాట్రాయి వికాస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ హఠాన్మరణం



**విస్సన్నపేట,మార్చి 31 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలం వికాస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ చెన్న కేశవ రెడ్డి క్యాన్సర్ తో శివ ఐక్యం చెందడం జరిగింది. వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి ఆయన పార్తివ దేహానికి పూలదండలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వికాస్ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాప్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ రవీందర్ నాయక్...





**పెనుగంచిప్రోలు,మార్చి 31 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు తుఫాన్ కాలనీలోని మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూలుని తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, జీ ఫ్ ఎల్ ఎన్ తుది పరీక్షను పరిశీలించి, అంగన్వాడి కేంద్రం నుంచి ఐ దు సంవత్సరాలు నిండిన ఆరుగురు పిల్లలను ఒకటవ తరగతి లోనికి చేర్పించి విద్యార్థులకు ఆత్మీయ ఆహ్వాన స్వాగత అభినందనలు తెలియజేసిన పెనుగంచిప్రోలు ఎంఈఓ రవీందర్ నాయక్, ఎంఈఓ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాంత, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిఆర్పి జొన్న ల గడ్డ చిన్న గోపాల్,అంగనవాడి టీచర్ మరియు సహాయకురాలు పాల్గొన్నారు.

# నేరగాళ్లకు చెక్ - సర్పవరంలో హైటెక్ నిఘా ప్రారంభం

● కాకినాడ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సీసీటీవీ, ఎ ఎన్ పి ఆర్ కెమెరాల ప్రాజెక్టు ప్రారంభం



**కాకినాడ రూరల్,మార్చి 31 (వార్తాప్రభ) :** ప్రజల భద్రతే పరమావధిగా నేరాల నియంత్రణలో సాంకేతికతను జోడిస్తూ సర్పవరం పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక నిఘా వ్యవస్థను ఘనంగా ప్రారంభించారు. జిల్లా పోలీసు యంత్రాంగం, కార్పొరేట్ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టును కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండు ప్రముఖ సంస్థలు తమ సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్) కింద కెమెరాలను విరాళంగా అందించాయి.సర్పవరం పరిధిలోని 19 కీలక ప్రాంతాల్లో హై-డెఫినిషన్ సీసీటీవీ కెమెరాలను ఓఎన్జీసీ ఏర్పాటు చేసింది.వాహనాల రద్దీ అధికంగా ఉండే 9 ప్రధాన జంక్షన్లలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఎ ఎన్ పి ఆర్) కెమెరాలను ?జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ వారు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పాటు చేసిన అధునాతన వ్యవస్థ ద్వారా పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం,కెమెరాల ద్వారా దొంగిలించబడిన వాహనాలు,నేరాలకు వాడే వాహనాల నంబర్ ప్లేట్లను సెకన్లలో గుర్తించడం,రాత్రి సమయాల్లో మహిళల రక్షణ కోసం రద్దీ లేని ప్రాంతాల్లో నిరంతర నిఘా,రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ట్రాఫిక్ ఉల్లంఘనలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్పవరం పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన కేంద్ర నియంత్రణ గది కు ఈ కెమెరాలన్నీ అనుసంధానించ బడ్డాయని, శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా షిఫ్టుల వారీగా ఫీడ్ను పర్యవేక్షిస్తారు. దీనివల్ల ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు పోలీసులు తక్షణమే స్పందించే అవకాశం ఉంటుందన్నారు. సాంకేతికతతో కూడిన నిఘా వల్ల నేరాల విచారణ వేగవంతం అవుతు ంది. ప్రజలు మరింత సురక్షితంగా ఉండేలా ఈ వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మానిష్, ఓఎన్జీసీ అసెట్ మేనేజర్ ప్రబల్ సేన్ గుప్త, జెమినీ ఎడిబుల్స్ ప్రతినిధులు, సర్పవరం సీఐ బి.పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమస్యల పరిష్కారానికి ఏప్రియల్ 11 న బి.సి.వై అధినేత రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష

-విజయవంతం చేయమని బీ.సీ.వై.శ్రేణుల ప్రచారం





**విశాఖపట్నం,మార్చి 31 (వార్తాప్రభ) :** భారత సైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఫిబ్రవరి 22వ తారీఖున బీసీ సింహ గర్జన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి ప్రధానమైనటువంటి ఐదు డిమాండ్లు చెప్పడం జరిగిందనీ బి. సి.వై శ్రేణులు మంగళ వారం నాటి విలేకరుల సమావేశంలో తెలిపారు.ఆ ఐదు డిమాండ్ నెరవేర్చుకోవడం కోసం మార్చి 23 వ తారీఖున అన్ని కలెక్టర్ కార్యాలయాలకు కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందనీ పేర్కొన్నారు. అదే క్రమంలో మార్చి 28,29,30 తేదీలలో మూడు రోజులు ఇంటింటికి బీసీ చైతన్యం కార్యక్రమాన్ని తెలపటం పూర్తి చేసుకోవడం జరుగుతుందనీ వారు తెలిపారు. బీసీ రక్షణ చట్టం జరగాలనీ, సమగ్ర కులగణన జరగాలని, బీసీ కులాలకు కార్పొరేషన్లు అయితే ఏర్పాటు చేశారు గానీ నిధులు మాత్రం ఏర్పాటు చేయలేదనీ, నిధులు ఏర్పాటు చేసి ఆయా కార్పొరేషన్ లో అభివృద్ధికి సహకరించాలని తమ ప్రధాన డిమాండ్లతో పాటు అమరావతి రాజధాని ప్రాంతంలో 1000 ఎకరాలు బిసి కుల భవనాల కొరకు నామమాత్రమైన రుసుము ఎకరం 99 పైసలకు ఇస్తే తమ నాయకుడు రామచందర్ యాదవ్ ఆ డబ్బులు చెల్లించి కొనడానికి సిద్ధంగా ఉన్నారని వారు ప్రకటించారు. విద్యా, ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు సట్టా సభలలో 44 శాతం రిజర్వేషన్ కావాలని ఈ ఐదు డిమాండ్లతో ఇంటింటి తిరిగి ప్రజలని చైతన్యవంతులు చేస్తూ న్యాయబద్ధమైనటువంటి మా డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రజలను సహకరించాలని ప్రార్థిస్తూ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తమతో పెద్ద ఎత్తున బీసీవై పార్టీ శ్రేణులు పాల్గొన్నట్లు బీసీవై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లు రమణారావు యాదవ్, మహిళా కో కన్వీనర్ అనుపమ యాదవ్, విశాఖ జిల్లా నాయకులు బొట్ట కోటేశ్వరరావు, పళ్ళ వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా ఆరోగ్యమే ముఖ్యం

● గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,మార్చి 31 (వార్తాప్రభ) :** గ్రామ సర్పంచుల పదవీకాలం నేటితో ముగియనుండగా ఆఖరి రోజు కూడా ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమం నకు ఆదేశాలు జారీ చేసినట్లు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు తెలియజేశారు. కరోనా కష్ట కాలంలో ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి జన రంజకంగా సేవలందించారని సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో వికలాంగ, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, గీత, డప్పుకళాకారులకు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో ప్రతినెలా ఒకటవ తేదీన సూర్యోదయానికి ముందే తలుపుతట్టి మరి పింఛన్లు అందించెవిధంగా సేవలందించడం జరిగింది అన్నారు. ఆనాడు వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే లక్షకు పైగా ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు సచివాలయ వ్యవస్థ ద్వారా పలు రంగాలలో అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అని, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ఎయిర్ పోర్టు అందించడంతోపాటు గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యాన్ని అందించే లక్ష్యంగా గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలు సచివాలయాలు వెల్నెట్ సెంటర్ లు నాడు నేడు కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలు నిధులతో విద్యా వైద్య రంగాలలో అభివృద్ధి చేసేందుకుఅడుగులు వేసిన ప్రజానాయకుడు వైఎస్ఆర్ తనయుడని ఆమె చెప్పారు. గడిచిన ఐదు సంవత్సరాలు తమకు సహకరించిన సచివాలయ ఉద్యోగులకు పారిశుద్ధ్య కార్మికులకు అధికారులకు ముఖ్యంగా తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్, వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విస్సన్నపేట మండల సీనియర్ వైసీపీ నాయకులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి మెరిసి వనజాక్షి, ప్రస్తుత ఎంపీపీ గద్దల మల్లయ్య, వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, గాజుల శ్రీనివాసరావులు, ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఈవో హరికృష్ణ కుమార్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, వార్డు మెంబర్లుకు అందరిని మించి తమకు గ్రామ సర్పంచ్ గా ఓట్లు వేసి గెలిపించిన ఓటర్ దేవుళ్లకు పేరుపేరున ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# పదవి విరమణ చేసిన గంగాధర్ రావు కు ఘన సన్మానం

**కృత్తివెన్ను,మార్చి 31 (వార్తాప్రభ) :** ముప్పై ఐదు సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు వైద్య ఆరోగ్యశాఖ నందు ఉద్యోగ కార్యకర్తగా చేరి వివిధ హోదాలలో సేవలందించి ప్రస్తుత కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తున్న కే గంగాధర్ రావు నేడు పదవి విరమణ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ సాయి సందీప్ .బి మిధున మరియు సిబ్బంది పాల్గొన్నారు




# నందమూరు -జింజేరు రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,మార్చి 31 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు – జింజేరు రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. త్వరిత గతిన రోడ్ల నిర్మాణశీ పూర్తి చేయాలని గుత్తేదారులని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రోడ్లకు పూర్వ వైభవం తెచ్చేలా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని. వేలకోట్ల నిధులతో గుంతలు పూడ్చడం మరమ్మత్తులతో పాటు నూతన రోడ్ల నిర్మాణం. నాడు గుంతల మయమైన రోడ్లు నేడు సుందరంగా చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జడ్పీటీసీ అర్జా నగేష్ మండల టీడీపీ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ మాజీ సర్పంచ్ పరసా రాంబాబు నీటి సంఘం అధ్యక్షుడు పరసా నాగరాజు పాలకేంద్రం అధ్యక్షుడు నెక్కంటి వెంకట సుబ్బారావు ఏఈ చలమలశెట్టి ధర్మయ్య పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక ఆత్మీయ కలయిక



**విస్సన్నపేట,మార్చి 31 (వార్తాప్రభ) :** టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామమోహనరావును తిరువూరు టిడిపి నాయకులు వల్లభనేని గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఇండోర్ ప్లాంట్ ను అందజేశారు. ఈ మర్యాదపూర్వక ఆత్మీయ కలయికలో పార్టీ వ్యవస్థాపకుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావుతో గడిపిన మధురస్మృతులను ఆయన గిరిబాబుకు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తన రాజకీయ ప్రయాణం మీడియా పెద్దలతో తన అనుబంధం గురించి ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. 44 వేల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ మూడవ తరం యువనాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ ముందుకు సాగుతుందన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మరింత బలపడే దిశగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమకాలీన ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలపై తమ తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగుతూ పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను మరింత బలపరిచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయటం ఆనందదాయకమన్నారు. ఎన్నికల సమయంలోనే కాక ఆనాటి నుండి ఈనాటి వరకు వల్లభనేని గిరిబాబు ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి భరోసా ఇవ్వడం పట్ల ఆయన అభినందించారు.

## కప్పలదొడ్డి పంచాయతీ సర్పంచ్ యక్కల కు ఘన సత్కారం



**పెడన,మార్చి 31 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామపంచాయతీ పాలకమండలి పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో ఘనంగా సత్కరించారు.ఈ పురస్కారముల కార్యమానికి ముఖ్యఅతిథిలుగా ఎంపీపీ జడ్పీటీసీ లు హాజరయ్యారు. సర్పంచ్ పాలకవర్గ సభ్యులను గ్రామపంచాయతీ సిబ్బందిని మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా సర్పంచ్ యక్కల మాధవి నాగరాజు వివరించటం జరిగింది. సత్కరించి ప్రసంగించిన ఎంపీపీ కి జడ్పిటిసి సభ్యులు పాలకవర్గం కి ధన్యవాదాలు తెలపటం జరిగింది.

# మంచి అధికారిని కోల్పోయిన లింగాల మండలం

● 14 ఏళ్ల అపరిమిత సేవతో వీడ్కోలు ● లింగాల మండలం తాసిల్దార్ వి రామచంద్రుడు

● మండల ప్రజల మరియు అధికారుల అభిమానం ఎన్నడు మరువను ● సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ వై రామ గంగారెడ్డి యాదవ్



**లింగాల,మార్చి 31 (వార్తాప్రభ) :** ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు అన్న సత్యాన్ని మరోసారి గుర్తు చేస్తూ, లింగాల మండలం తాసిల్దార్ బి. రామచంద్రుడు ఒక మంచి ఉద్యోగి వెళ్లిపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. పెద్దకూడాల వీఆర్వోగా పని చేస్తూ, లింగాల మండలం రెవెన్యూ కార్యాలయంలో ఇన్చార్జ్ ఆర్ఐగా విధులు నిర్వహించిన డాక్టర్ వై. రామ గంగారెడ్డి యాదవ్ సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి పొంది సింహాద్రిపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో విధులు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సహచర ఉద్యోగులు ఆయనకు హృదయపూర్వక వీడ్కోలు సమావేశం నిర్వహించారు. తాసిల్దార్ బి.రామచంద్రుడు మాట్లాడుతూ, “లింగాల మండలం ఒక మంచి ఉద్యోగస్తుని కోల్పోయింది. ఒకే మండలంలో 14 సంవత్సరాలు నిరంతరాయంగా పని చేయడం అంత సామాన్య విషయం కాదు. నాయకులతో గానీ, ప్రజలతో గానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయానుకూలంగా, స్పష్టతతో, అందరికీ దగ్గరగా ఉంటూ మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ పి. నరేంద్ర మాట్లాడుతూ, “గంగాధర రెడ్డి యాదవ్ మండలంలో కూడా ఎంతో కాలం పని చేశారు. పని చేసే సమయంలో ఎలాంటి తప్పులు చేయకుండా మంచి పేరు తెచ్చుకున్నారు. పెద్దకూడాల వీఆర్వోగా, ఇన్చార్జ్ ఆర్ఐగా కూడా అదే స్థాయి సేవ చేశారు. పదోన్నతి పొంది సింహాద్రిపురం వెళ్తున్నారు. అక్కడ కూడా మంచి ఆదరణ, అభిమానంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు. వీడ్కోలు సమావేశంలో మాట్లాడిన సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ వై. రామ గంగారెడ్డి యాదవ్, “లింగాల మండలం ప్రజలు, నాయకులు, సహచరులు ఇచ్చిన అపారమైన అభిమానం, ఆదరణను ఎన్నటికీ మరువలేను. 14 సంవత్సరాలు ఒకే మండలంలో పని చేయడం అనేది అరుదైన అదృష్టం. ఏ ఉద్యోగికీ ఇంత కాలం ఒకే చోట పని చేయడం సాధ్యం కాదు. ఇక్కడి నాయకులు, ప్రజల అభిమానంతో ఎలాంటి మచ్చ లేకుండా, వారికి దగ్గరగా ఉంటూ విధులు నిర్వహించగలిగాను. ఈ ప్రాంతం వదిలి వెళ్లాలంటే బాధగానే ఉంది, కానీ ఉద్యోగ బాధ్యతలు తప్పవు. ఇక్కడి సిబ్బంది అందించిన పూర్తి సహాయ సహకారాల వల్లే ఇంత కాలం సునాయాసంగా పని చేయగలిగాను. కొత్త మండలంలో కూడా నాయకులు, ప్రజల అభిమానంతో, సహచరులతో కలిసి మంచి సేవ చేస్తాను” అని హృదయపూర్వకంగా చెప్పారు. సహచర సిబ్బంది మాట్లాడుతూ, “గంగాధర సార్ పదోన్నతి పొందడం సంతోషమైన విషయమే, కానీ మండలం వదిలి వెళ్లడం బాధాకరం. కష్ట సమయాల్లో కూడా భరోసాగా నిలబడి, మమ్మల్ని ముందుకు నడిపించిన మంచి అధికారి ఆయన. ఆయన సేవలు ఎప్పటికీ మరువ లేము” అని తమ భావాలు వ్యక్తం చేశారు. ఈ వీడ్కోలు సమావేశం ఉద్యోగుల మధ్య ఉన్న స్నేహబంధాలు, పరస్పర గౌరవాన్ని మరోసారి హైలైట్ చేసింది. లింగాల మండలం ప్రజలు కూడా యాదవ్ సేవలను గుర్తుంచుకుంటారని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదలకు ఆపన్న హస్తం గా ముఖ్యమంత్రి సహాయ నిధి.

-శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మార్చి 31 (వార్తాప్రభ):**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంఆర్ హిల్స్ కాలనీకి చెందిన కృష్ణశ్రీకి అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుంచి రూ.3 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు సిఎంఆర్ఎఫ్-ఎల్ఓసీ మంజూరి పత్రాన్ని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేదలకు ఆపన్నహస్తంగా నిలుస్తోందని తెలిపారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం

:చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు

**సిద్దిపేట మార్చి 31(వార్తాప్రభ)::** సిద్దిపేట పురపాలక సంఘ కార్యాల యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు గారు,కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు,గౌ.కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఇతర శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో 36 ఏజెండా అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఆమోదించడం జరిగింది. కౌన్సిల్ సభ్యులు పలు సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా పరిష్కరింపచేస్తామన్నారు. పట్టణంలో గల మున్సిపల్ షట్టర్లకు గేట్లు, గ్రిల్స్ ఏర్పాటు మరియు ఇతర పనులకు గాను - 5 లక్షలు పలు టెండర్ ప్రకటనలకు గాను పత్రికలకు చెల్లింపునకు - 1,96,824 రూపాయలు ఇంజనీరింగ్ విభాగంలోని నీటి సరఫరా వాహనం 2026- 27 ఆర్థిక సంవత్సరంకు గాను అద్దె చెల్లింపుకై - 3,96,000 పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల 2026- 27 సంవత్సరముకు గాను జీతభత్యాలకు అగు ఖర్చు - 1602.50 (లక్షలలో)2026- 27 సంవత్సరముకు గాను పట్టణంలో నీటి సరఫరా వీధి దీపాలు పారిశుధ్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ వంటి నిర్వహణకు - 798.5 (లక్షలలో) పట్టణంలోని అన్ని జంక్షన్ నిర్వహణకు - 20 లక్షలు వర్షాకాలం దృష్ట్యా మురుగు నీటి కాలువలు చెరువు నాళాలలో పూడిక తీయుటకు మరియు వార్డులలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు గాను - 50 లక్షలు ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు మరమ్మతులు చేయుటకు గాను - 8,85,000 రూ.వనమహోత్సవంలో పలు పనుల నిర్వహణకై - 100 (లక్షలలో)పట్టణంలోని 43 వార్డులలో వీధి దీపాల నిర్వహణకై - 50 (లక్షలలో)43 వార్డులలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు, సామాగ్రికై - 20 లక్షలు పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణకై - 5 లక్షలు ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం మరమ్మతులు - 10 లక్షలు స్వచ్ఛ బడిలో నియమించుటకు ఆమోదించుట కొరకై మరియు పెయింటింగ్ ఇతర సివిల్ వర్క్ - 15 లక్షలుపట్టణంలో వివిధ ప్రాంతాలలో గల మున్సిపల్ సంబంధించిన ఖాళీ ప్రదేశాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట కొరకై - 20 లక్షలు మున్సిపల్ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుట కొరకై - 10 లక్షలుమమ్మ యమ్మ దేవాలయం ప్రహరీ కూడా నిర్మించుటకై - 5 లక్షలుపురపాలక సంఘం కార్యాలయంలో వివిధ సమావేశాలలో అందజేసిన టీ బిల్ - 40000 పారిశుధ్య వాహనాల పంచర్లకు 2026 - 27 సంవత్సరమునకును గాను - 1,20,000 2026- 27 ఆర్థిక సంవత్సరమునకు గాను పాఠశాలల సానిటేషన్ సర్టిఫికెట్ కు గాను ఫీచర్ నిర్వహిస్తూ కౌన్సిల్ ఆముదం కొరకై పట్టణంలోని వివిధ వార్డులలో ఈ ఈ ఎస్ ఎల్ వారు సరఫరా చేసిన వీధి దీపాల నిర్వహణకు - 30 లక్షలు 43 వార్డులలో వీధి దీపాల నిర్వహణ కొరకు అవసరమగు ఎల్ఈడి డ్రైవర్స్, పిసిబి డ్రైవర్స్, ఇతర సామాగ్రి కొనుగోలు చేయుటకు హ 50 లక్షలు?43 వార్డులలో వీధి దీపాల లైన్మెన్ లకు అవసరముకు పనిముట్లు కొనుగోలు చేయుటకు - 10 లక్షలు రూట్స్ స్వీపింగ్ మిషన్ విడిభాగాలు మరియు సర్వీసింగ్ చేయుటకు ఆమోదముకై 39 వార్డులో బురుజు పునరుద్ధరణకై - 5 లక్షలు .

## ఏకాంతపు మౌన రాగం!!



అనంత నీలాకాశపు అంచుల్లో..
అలసి వాలిన సంధ్యా కిరణం నేను!
ఎవరూ వినని ఏకాంత గీతంలో..
ఎగసి పడే ఒక మూగ ఆలాపనను నేను!!
కలల వాకిట నిలిచిన కనుపాపల్లో..
కరిగిపోని ఒక మధుర స్వప్నాన్ని!
నిశ్శబ్దపు లోయల్లో ప్రతిధ్వనించే..
నిరంతర వేదనల నిండైన రాగాన్ని!!
వెన్నెల కురిసే వేళ వేకువ కొరకు..
వేచి చూసే విరహ వేదన నాది!
పుడమి పలకరించే ప్రతి చినుకులో..
తడిసి మురిసే తన్మయత్వం నాది!!
మౌనమే భాషగా మారిన వేళ..
మనసు పొరల్లో దాగున్న గుసగుసను!
శూన్యంలో వెతికే అన్వేషణలో..
చిక్కిన ఒకానొక చిరునవ్వును!!
కాలం రాసే కవితా పుటల్లో..
కనుమరుగైన ఒక అక్షరాన్ని!
భావావేశపు లోతైన కడలిలో..
తీరం వెతికే చిన్న అలనై పోయాను!!
ఎద లోతుల్లో దాగిన ఈ రాగం..
ఎవరికో వినిపించాలని నా తాపన!
ప్రకృతి ఒడిలో తలవాల్చి నిదురిస్తూ..
ప్రేమను వెతికే ఒక అక్షరార్చన!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని
9849555485

# హైటెక్ యుగంలో హ్యాండ్‌మేడ్ పొయ్యిలు!!

● సిలిండర్ పోయి.. కట్టెలు వచ్చే ● రివర్స్ గేర్‌లో నాగరికత ● మంటల్లో మాడిపోతున్న మధ్యతరగతి కలలు ● అగ్రరాజ్యాల అహంకారం.. పేదవాడికి పాత కాలం ● సరిహద్దుల్లో తుపాకీ గుండ్లు.. ఇక్కడ పొయ్యిలో కట్టెలు

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)** నిత్యం ఆధునిక సాంకేతికతతో పరుగులు తీసే ఈ కాలంలో, అకస్మాత్తుగా గ్యాస్ స్టౌవ్‌ల స్థానంలో పాత కాలపు మట్టి పొయ్యిలు ప్రత్యక్షమవడం ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు అద్దం పడుతోంది. పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ మేఘాలు, అంతర్జాతీయ రాజకీయ సంక్షోభాలు సామాన్యుడి వంటగదిపై, చిన్న చిన్న చాయ్ హోటళ్లు, మిర్చి బండ్లు, కర్రీ పాయింట్లు ఎంతటి తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయో ఈ చిత్రం స్పష్టం చేస్తోంది. దేశాల మధ్య వైషమ్యాలు పెరిగి చమురు సరఫరా దెబ్బతినడంతో గ్యాస్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. ఫలితంగా ప్రజలు మళ్ళీ తమ పాత అలవాట్లలోకి, అంటే కట్టెల పొయ్యిల వాడకానికి మళ్లుతున్నారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని మనం అనుకుంటున్నా, ఇలాంటి యుద్ధ వాతావరణం మనల్ని వంద ఏళ్లు వెనక్కి నెట్టేస్తోంది అనడానికి ఈ మట్టి పొయ్యి ఒక సజీవ నిదర్శనం. పొగలు కక్కుతున్న టీ పాత్రలు, మండుతున్న మట్టి పొయ్యి కేవలం ఆకలి తీర్చే సాధనాలు మాత్రమే కాదు, ప్రపంచ యుద్ధ భయం వల్ల సామాన్యుడు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల ప్రతిరూపాలు. ఇంధన కొరత పెరిగితే నాగరికత ఎంత త్వరగా తన మూలాల్లోకి వెళ్లాల్సి వస్తుందో ఈ దృశ్యం మనకు గుర్తుచేస్తోంది. అగ్రరాజ్యాల మధ్య ఆధిపత్య పోరు చివరకు ఇలా



సామాన్యుడి జీవనశైలిని మార్చేసి, గ్యాస్ సిలిండర్ ఉన్నా నిప్పుల పొయ్యి మీదే వంట చేసుకోవాల్సిన అగత్యాన్ని సృష్టించింది. ఒకప్పుడు ఆధునికతకు చిహ్నంగా గ్యాస్ వాడకాన్ని గర్వంగా చెప్పుకునే స్థితి నుంచి, నేడు పరిస్థితుల ప్రభావంతో తిరిగి మట్టి పొయ్యి వైపు చూడటం కాలం చేస్తున్న విచిత్రమైన ప్రయాణంలా కనిపిస్తోంది. యుద్ధం వల్ల కలిగే నష్టం కేవలం సరిహద్దుల్లో మాత్రమే కాదు, ఇలాంటి సామాన్య ప్రజల నిత్య జీవితాల్లో కూడా ప్రతిబింబిస్తుందని ఈ వార్తా చిత్రం మనకు హెచ్చరిక జారీ చేస్తోంది.

# రోడ్లా? పార్కింగ్ యార్డులా!!

● పాదచారులకు పద్మవ్యూహం ● భారీ వాహనాలకు రాచమార్గం ● అధికారుల పట్టింపులేనితనానికి పరాకాష్ట ● ఏసీ గదుల్లో అధికారులు.. ఎండలో జనం ఇబ్బందులు ● ఫుట్‌పాత్‌లు మాయం.. రోడ్డు సగం ఖాళీ లేదు






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రధాన రహదారులు ప్రస్తుతం సామాన్యులకు నరకప్రాయంగా మారాయి. రోడ్లన్నీ అక్రమ పార్కింగ్‌కు నిలయాలుగా మారి, వాహనదారులకు పార్కింగ్ యార్డులను తలపిస్తుండటంతో పాదచారులు నడవడానికి వీలులేక పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లు అవస్థలు పడుతున్నారు. భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా రోడ్లపైనే నిలుపుతుండటంతో అవి రాచమార్గాలుగా వెలుగొందుతుంటే, సామాన్యుడికి మాత్రం సగం రోడ్డు కూడా ఖాళీ లేకుండా పోయింది. చిరు వ్యాపారుల ఆక్రమణలు, అడ్డగోలు పార్కింగ్‌తో ఫుట్‌పాత్‌లు పూర్తిగా మాయమైపోయాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఏసీ గదులకే పరిమితమై, క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకపోవడం వారి పట్టింపులేనితనానికి పరాకాష్టగా నిలుస్తోంది. మండుతున్న ఎండల్లో ట్రాఫిక్ చిక్కుల్లో జనం అల్లాడిపోతుంటే, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. రహదారులపై ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఆక్రమణల తొలగింపులో ట్రాఫిక్ పోలీస్ అలాగే మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకం. మున్సిపల్ అధికారులు ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ కట్టడాలను, వ్యాపారాలను తొలగించి పాదచారులకు దారి సుగమం చేయాలి. అదే సమయంలో, ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు నిలిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలి. ఈ రెండు శాఖలు సంయుక్తంగా 'స్పెషల్ డ్రైవ్'లు నిర్వహించినప్పుడే రోడ్లు పార్కింగ్ యార్డులుగా మారకుండా ప్రజలకు ఊరట లభిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తూ పారదర్శకంగా వ్యవహరించడం ద్వారానే నగర రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్‌ను తొలగించి, రహదారులను ప్రక్షాళన చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పోటీ పరీక్షల్లో రాణించడమే లక్ష్యం!!

● టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ● "అర్థమెటిక్, రీజనింగ్"పై పట్టు అవసరం ● మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ ట్రైనింగ్ గ్రాండ్ సక్సెస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అర్థమెటిక్, రీజనింగ్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నాంది ఫౌండేషన్ - మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ సహకారంతో జరిగిన ఈ శిక్షణలో ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా తరగతులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని కెరీర్‌లో రాణించాలని పిలుపునిచ్చారు. రిసోర్స్ పర్సన్ సాగర్ విద్యార్థులకు అర్థమెటిక్, రీజనింగ్ అంశాలను సులభశైలిలో బోధించగా, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జి. సుబ్బారావు, మెంటర్ పి. ఉషారాణిని అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సవిత, ఎన్సీసీ ఆఫీసర్ తిరుపతి, డాక్టర్ సతీష్‌తో పాటు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# జిహెచ్ఎంసి లో పాలమూరు బిడ్డలకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించండి.

మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు.



**కూకట్ పల్లి, మార్చ్ 31(వార్తాప్రభ):** మూడు కార్పొరేషన్లతో మహానగరంగా విస్తరిస్తున్న హైదరాబాదులో పాలమూరు బిడ్డలకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి విన్నవించారు.మంగళవారం సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ మహానగరంలో కొత్తగా ఏర్పాటైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజి గిరి మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అత్యధిక పాలమూరు వాసులు నివాసం ఉంటున్న ప్రాంతాలలో పాలమూరు బిడ్డలకు కార్పొరేటర్ టికెట్ కేటాయించి రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో శంషిగూడ, ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర నగర్, కూకట్ పల్లి నియోజక వర్గంలో బాలానగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోరబండ, రెహ్మత్ నగర్ డివిజన్లలో పాలమూరు వాసులు అత్యధికంగా నివాసం ఉంటున్నారని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ మహా నగర నిర్మాణంలో, అభివృద్ధిలో పాలమూరు వాసులు, కార్మికులు అందించిన సేవలు, పాలమూరు వాసుల పాత్ర ఎనలేనిదన్నారు. పాలమూరు వాసులు అత్యధికంగా నివాసముండే ప్రాంతాలలో పాలమూరు బిడ్డలకే కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం పెద్దలు కే. దేవన్న, సంఘం అధ్యక్షుడు ఎంఏ. కరీమ్ , ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, ఉపాధ్యక్షుడు లోకేష్ రెడ్డి, బంగారి శ్రీను, సాయి కుమార్ లు పాల్గొన్నారు

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## స్వచ్ఛ నగరమే ధ్యేయం!!

● ఏప్రిల్ 1 నుండి మేయర్ స్పెషల్ డ్రైవ్
● రహదారి ఆక్రమణలు తొలగించాల్సిందే
● స్వచ్ఛ నగర నిర్మాణంలో ప్రజలే కీలకం
● మురుగు కాలువల పూడికతీత పనుల పరిశీలన





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా మార్చే బృహత్తర లక్ష్యంతో మేయర్ మహంకాళి స్వామి ఏప్రిల్ 1 నుండి డివిజన్ల వారీగా ప్రత్యేక పర్యటనలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామునే క్షేత్రస్థాయిలోకి వెళ్లిన ఆయన, మునిసిపల్ కార్యాలయం నుండి ఫైవ్ ఇంక్ లైన్ వరకు ప్రధాన రహదారి వెంట పేరుకుపోయిన ఇసుక, మట్టిని తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాహనదారులకు ప్రమాదకరంగా మారిన ఈ రోడ్ల శుభ్రత కోసం బ్లేడ్ ట్రాక్టర్లు, హెచ్‌కేఆర్ సంస్థకు చెందిన స్వీపింగ్ యంత్రాలను రంగంలోకి దించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, మేయర్ స్వయంగా పార పట్టి రోడ్డును శుభ్రం చేయడం ద్వారా పారిశుద్ధ్యంపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. రహదారిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తక్షణమే తొలగించాలని సంబంధిత వ్యక్తులకు కఠిన ఆదేశాలు జారీ చేసిన ఆయన, అటుపై 9వ డివిజన్ వినోభా నగర్‌లో పర్యటించి మురుగు కాలువల పూడికతీత పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవడంలో ప్రజలు తమ వంతు బాధ్యతగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ పారిశుద్ధ్య తనిఖీల్లో స్థానిక కార్పొరేటర్ తాళ్ళపెల్లి యుగంధర్, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు డిప్యూటీ కమిషనర్, ఈఈ, టీపీఎస్ ఉన్నతాధికారులు పాల్గొని మేయర్ వెంట ఉండి పనులను సమన్వయం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలిస్తూ, నగర రూపురేఖలు మార్చడమే ధ్యేయంగా యంత్రాంగాన్ని ఆయన పరుగులు పెట్టించారు. పారిశుద్ధ్య లోపాలు ఎక్కడ ఉన్నా ఉపేక్షించేది లేదని, ప్రతి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మేయర్ స్పష్టం చేశారు. నగర సుందరీకరణలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రజల్లో మంచి స్పందనను పొందుతోంది. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రామగుండాన్ని స్వచ్ఛ నగరాల జాబితాలో ముందుంచాలని ఆయన ఆకాంక్షించారు.

## యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31, (వార్తాప్రభ ప్రతినిధి),**యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు.సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు.

# ఎడిటోరియల్

## నక్సలిజం అంతమైనట్లేనా...
## వారింకా అడవుల్లోనే !

దేశంలో నక్సలిజం అంతం అయినట్లేనా. మార్చి 31తో కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు ముగిసిపోతోంది. మావోయిస్టు రహిత దేశంగా ఏప్రిల్ 1 నుంచి భారత్ ఉంటుందని గతంలో అనేక సార్లు కేంద్రం ప్రకటించింది. తాజాగా లోక్ సభలో ఇదే అంశం మీద కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. మావోయిస్టుల శకం దేశంలో ముగిసింది అని ఆయన స్పష్టం చేశారు. మోదీ ఘనత అంటూ : దేశంలో వామపక్ష తీవ్రవాదం అక్కడ అభివృద్ధిని అడ్డుకుందని అయితే నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో ఆయా ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు చేరుతున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంటున్నారు. ఆయుధాలు చేతబట్టే ఎవరినైనా కఠినంగా అణచివేస్తామని బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం ఇస్తామని ఆయన హెచ్చరించారు. దేశాన్ని వామపక్ష తీవ్రవాదం నుండి విముక్తి చేసేందుకు కఠిన చర్యలు చేపట్టామని చెప్పారు. దేశంలోని 12 రాష్ట్రాలలో నక్సలైట్లు రెడ్ కారిడార్ ని సృష్టించారని, తద్వారా ప్రభావిత ప్రాంతాల్లో శాసనబద్ధ పాలన అక్కడ పూర్తిగా కనుమరుగైందని హోం మంత్రి లోక్ సభకు తెలిపారు. వామపక్ష తీవ్రవాద హింసలో ఏకంగా ఇరవై వేల మంది ప్రాణాలు కోల్పోయారని 12 కోట్ల మంది ప్రజలు ఎటువంటి అభివృద్ధి లేకుండా ఏళ్ల తరబడి పేదరికంలో మగ్గిపోయారని ఆయన పేర్కొన్నారు.: అయితే కేంద్రంలో 2014 లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశాన్ని వామపక్ష తీవ్రవాదం నుండి విముక్తి చేసేందుకు మోదీ ప్రభుత్వం సీరియస్ గా స్టెప్స్ తీసుకుందని అన్నారు. అలా మావోల ప్రభావిత ప్రాంతాలలో 596 పటిష్టమైన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా భద్రతా వ్యవస్థను బలోపేతం చేశామని అమిత్ షా చెప్పారు. 2014లో 126 గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఇప్పుడు కేవలం రెండు జిల్లాలకు తగ్గిందని ఆయన గణాంకాలను వెల్లడించారు. గత ఆరేళ్లలో 406 కేంద్ర సాయుధ పోలీసు బలగాల యూనిట్లను ఏర్పాటు చేశామని వివరించారు. అలాగే భద్రతా దళాలకు 400 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సమకూర్చామని ఆయన చెప్పారు. 2024 నుండి మార్చి 2026 మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లలో 706 మంది నక్సలైట్లను మట్టుబెట్టామని కేంద్ర హోం మంత్రి చెప్పారు. అలాగే 2,218 మంది నక్సలైట్లను అదుపులోకి తీసుకున్నామని, 4,839 మంది నక్సలైట్లు లొంగిపోయారని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే వామపక్ష తీవ్రవాదం పెచ్చరిల్లింది అని అమిత్ షా ఆరోపించారు. నక్సలిజం దేశం ముందున్న ఒక పెద్ద సవాలు అని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ స్వయంగా అంగీకరించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం దాని పరిష్కారానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని విమర్శించారు. దేశంలో నక్సల్ హింస 1970వ దశకంలో నక్సల్బరీ ప్రాంతంలో ప్రారంభమైందని ఆయన గుర్తుచేశారు. 1980లలో పీపుల్స్ వార్ గ్రూప్ ద్వారా నక్సలిజం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ఒడిశా రాష్ట్రాలలో విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 2004లో సీపీఐ మావోయిస్టు పార్టీ ఏర్పడిందని, ఆ తర్వాత నక్సల్ హింసాకాండ తీవ్రమైన మలుపు తీసుకుందని ఆయన తెలిపారు. ఈ మొత్తం కాలంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉందని ఆయన నిందించారు. ఇదిలా ఉంటే అత్యధిక శాతం మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు. అయితే ఇంకా కొంత మంది మాత్రం అడవుల్లో ఉన్నారు. వారు అయితే తమ విధానాలను కొనసాగిస్తామని అంటున్నారు. తమ పార్టీ పేదల కోసం పోరాటం చేస్తూనే ఉంటుందని అంటున్నారు. ఇంకో వైపు మావో అగ్ర నేత గణపతి లొంగిపోతారని నెల రోజుల నుంచి వార్తలు ప్రచారంలో ఉన్నా ఆయన మాత్రం ఈ రోజుకీ లొంగిపోలేదు. దనతో మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోంవాలని తెలంగాణా పోలీసులు కోరుతున్నారు. గణపతి ఆరోగ్యం బాగోలేదని తెలిసిందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. ఆయన కనుక లొంగిపోతే ప్రభుత్వ ఖర్చులతో పూర్తిస్థాయి వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. గణపతితో పాటుగా అజ్ఞాతంలో ఉన్న మరో ఏడుగురు మావోయిస్టులు వెంటనే లొంగిపోవాలని ఆయన కోరారు అలా లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొత్తం మీద అతి కొద్ది మంది మాత్రమే మావోయిస్టులు అడవులలో ఉన్నారు. వారి సంగతి ఏమి చేస్తారు అన్నది చూడాల్సి ఉంది.

## హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

**ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన.. అధికారులకు కీలక ఆదేశాలు**
**శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి**

**కామారెడ్డి,మార్చ్ 31.** (వార్తా ప్రభ ప్రతినిధి)ఏప్రిల్ 02న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గాన్ని, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్ మరియు ఎస్పీ మార్గంలోని ప్రధాన కూడళ్లను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ మరియు బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.

## అమ్మమ్మ సూక్తులు



దైవ కృప అమూల్యము
అది రక్షణ కవచము
పొందాలి బ్రతుకులో
వెలగాలి జగతిలో
దేవునిలో ఎదగాలి
వినయంతో ఒదగాలి
దైవ కృప పొందుకుని
హాయిగా బ్రతకాలి
భక్తిగా ఉండాలి
యుక్తినే చాటాలి
శక్తితో దేవునిలో
గొప్పగా సాగాలి
మంచినే చేయాలి
ముందడుగు వేయాలి
క్రమంగా జీవిస్తూ
కనికరం చూపాలి
పూవులా విరియాలి
ప్రమిదలా వెలగాలి
నలుగురికి సాయపడి
సాక్షిగా నిలవాలి
నవ్వులే కురియాలి
నవ్విస్తూ నడవాలి
ఈ చిన్ని బ్రతుకులో
సార్థకత నొందాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,

# జూన్‌లో డ్రగ్ డిటెక్షన్ స్పెషల్ డ్రైవ్

**● విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో విస్తృత కార్యాచరణ ● మాదకద్రవ్య రహిత జిల్లాకై డ్రగ్స్‌పై దండయాత్ర 2.0 ● సమాజ హిత ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి ● తాత్కాలిక మత్తుతో విలువైన జీవితం చిత్తు ● రాత్రి వేళల్లో అత్యాధునిక డ్రోన్లతో ప్రత్యేక నిఘా ● ప్రత్యేక బృందాలు, ఈగల్ క్లబ్‌లు క్రియాశీలం కావాలి ● 1972 టోల్‌ఫ్రీ నంబరుపై విస్తృత అవగాహన కల్పించాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు**







**విజయవాడ, మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్యకర, ఆనందదాయక, సుసంపన్న స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న కృషిలో భాగంగా జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు డ్రగ్స్‌పై దండయాత్ర 2.0 త్వరలో ప్రారంభమవుతుందని, జూన్‌లో విద్యాసంస్థలు, హాట్‌స్పాట్‌ల్లో డ్రగ్ డిటెక్షన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు వెల్లడించారు. సమాజ హితం కోసం చేసే ఈ ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, సమన్వయ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఒక వ్యక్తిని మాత్రమే కాదు.. మొత్తం కుటుంబాన్ని, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని.. డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందని.. ఈ కార్యక్రమం స్ఫూర్తితో డ్రగ్స్‌పై దండయాత్ర 2.0ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గుర్తించిన 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములవుతున్నాయని.. 1972 టోల్‌ఫ్రీ నంబరుపైనా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు, ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని ఆదేశించారు.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు:లిసీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు** సమాజాన్ని ఛిద్రం చేసే మాదకద్రవ్యాల సమూల నిర్మూలనకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని, వినూత్న కార్యక్రమాలతో ఉద్యమంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచామని పేర్కొన్నారు. ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నాయని.. వీటి స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాడ్రేవు కామరాజు, ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, ఎం.వీరాంజనేయులు, విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్, సమన్వయ శాఖల అధికారులతో పాటు ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, డా. టీఎస్‌రావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నవజీవన్ బాల్ భవన్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్ హాజరయ్యారు.

## ఉచిత శిక్షణ కు దరఖాస్తులు ఆహ్వానం..!

**విజయవాడ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారం తో నిరుద్యోగులకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కలిపించుటలో బాగశీగా కానూరు లో "ఫెడరల్ స్కిల్ అకాడమీ" ట్రైనింగ్ సెంటర్ నందు ప్రస్తుత జాబ్ మార్కెట్లో మంచి ప్రాముఖ్యత కలిగినటువంటి లి"టాలీ మరియు " లిబీపీఓ కోర్సుపై సర్టిఫికెట్ తో కూడిన ఉచిత శిక్షణ తో పాటు ఖచ్చితమైన ఉద్యోగావకాశాలకు సంబంధించి అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ శిక్షణలకు ఇంటర్ మరియు ఏదైనా గ్రాడ్యువేషన్ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల అభ్యర్థులు అర్హులు అని తెలియజేసారు. ఈ నెల 06-04-2026 శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రముఖ ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా కానూరు లోని తులసినగర్ లో గల "ఫెడరల్ స్కిల్ అకాడమీ" ట్రైనింగ్ సెంటర్ కు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో పాటు, ఆధార్ కాపీ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 87146 92747, 8714692748 నంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## వంట గ్యాస్ కొరత లేదు.. ఆందోళన అనవసరం

**● ప్రతి గ్యాస్ ఏజెన్సీకి ప్రత్యేక అధికారిని నియమించాం ● డిమాండ్, సరఫరాపై నిరంతర పటిష్ట పర్యవేక్షణ ● వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా కూడా జరుగుతోంది ● ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



**విజయవాడ, మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదని.. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గ్యాస్ ఏజెన్సీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. జేసీ ఇలక్కియ మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాలో గ్యాస్ సరఫరా స్థితిగతులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు చమురు సంస్థలకు సంబంధించి 8,63,778 ఎల్‌పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. అదేవిధంగా 18 హెచ్‌పీసీఎల్, 12 బీపీసీఎల్, 26 ఐఓసీఎల్ కు సంబంధించి మొత్తం 56 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 30న 15,186 బుకింగ్స్ జరగ్గా.. ఆ రోజు 19,440 సిలిండర్ల డెలివరీ జరిగిందని వివరించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డిమాండ్, సరఫరా పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా పెండింగ్ ఎక్కువగా ఉంటే అక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు సప్లయ్ మేనేజర్ల ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదేవిధంగా గృహ అవసరాలకే కాకుండా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా కూడా సోమవారం నుంచి సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అవసరముంటేనే గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎవరూ ఏజెన్సీకి వెళ్లనవసరం లేదని.. డెలివరీ సిబ్బంది ఓటీపీ ఆధారంగా గ్యాస్ సిలిండర్‌ను ఇంటివద్దే అందిస్తారని జేసీ పేర్కొన్నారు.

**90 శాతం ఓటీపీ ద్వారానే:**బ్లాక్ మార్కెట్ కు చెక్ పెట్టేందుకు వీలుగా జిల్లాలో దాదాపు 90 శాతం ఓటీపీ ఆధారంగానే సిలిండర్ల డెలివరీ జరుగుతోందని.. ఈ విషయంలో వెనుకబడ్డ కంచికచర్లలోని భాస్కర్ గ్యాస్ ఏజెన్సీకి షోకాజు నోటీసులు ఇచ్చినట్లు వివరించారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) అందుబాటులో ఉందని.. ఫిర్యాదులు, విజ్ఞప్తులను ఈ నంబరుకు కాల్ చేసి తెలియజేయవచ్చని సూచించారు. ప్రస్తుతం ఎల్‌పీజీ వంట గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్తగా ప్రజలు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగం వైపు మళ్లాలని కోరారు. తక్కువ ఖర్చుతో అధిక భద్రతతో నిరంతర గ్యాస్ సరఫరాకు పీఎన్‌జీ కనెక్షన్లు వీలుకల్పిస్తాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 10 వేలు మాత్రమే పీఎన్‌జీ కనెక్షన్లు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ వివరించారు. సమావేశంలో డీఎస్‌వో పల్నాటి వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దావాజీగూడెం పాఠశాలకు పూర్వపు విద్యార్థులు బీరువా బహుకరణ



**గన్నవరం :మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దావాజీగూడెం మోడల్ ఫౌండే షన్ స్కూల్ కు పూర్వపు విద్యార్థులు ((1985-86 బ్యాచ్ )షుమారు రూ. 20వేలు విలువ కలిగిన ఇనుప బీరువాను బహుకరించారు. ఆ బీరువాను మంగళవారం పూర్వక విద్యార్థులు ధనియాల అప్పారావు, కాస న్నేని శ్రీనివారావు, పచ్చిపులుసు ప్రసాద్ పాఠశాల కు అందచేశారు. ఈకార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యా కుమారి, ఉపధ్యాయులు జంగం కుమారి, జేమ్స్, లక్ష్మి దుర్గ రత్న కుమారి,ఝాన్సీ,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

**ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు...**
**జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమామహేశ్వరి**





**చేజర్ల మార్చి 31 (వార్తాప్రభ)** చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరీ సందర్శించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి లోని లేబర్ రూమ్ మరియు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.అలాగే మంగళవారం చిత్తలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీమతి మెహతాబ్ మరియు చిత్తలూరు పి.హెచ్.సి డాక్టర్ మరియు పి హెచ్ యన్ హెచ్.వి మరియు యం.పి.హెచ్.ఏ లు పాల్గొన్నారు.

## సైన్స్ అభివృద్ధికి న్యూటన్ ఎనలేని కృషి

**- జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ సీతారామారావు**



**ఇబ్రహీంపట్నం, మార్చి 31 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రకృతి సిద్ధమైన తత్వశాస్త్రం సైన్స్ గా ఎలా పరిణామం చెందిందన్న అంశంపై న్యూటన్ ఎనలేని కృషి చేశారని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ మామిడి సీతారామారావు అన్నారు. భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ 299వ వర్ధంతి సందర్భంగా కొండపల్లి క్రాంతి హై స్కూల్ లో మంగళవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రచనల ద్వారా గ్రంథాలలో ఐజాక్ న్యూటన్ గురుత్వాకర్షణ శక్తి గురించి ప్రస్తావించి వివరించారన్నారు.. మూడు శతాబ్దాల పాటు ప్రపంచానికి సైన్స్ దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి, ఆధునిక ఇంజనీరింగ్ ఏర్పాటుకు న్యూటన్ రచనలే పునాది అన్నారు. అందువల్ల ఆధునిక ప్రపంచం న్యూటన్ ను సైన్స్ పితామహుడిగా గౌరవిస్తుందని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వి.మురళీ మోహన్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర రంగం మీదకు ఐన్ స్టీన్ వచ్చే వరకు మూడు శతాబ్దాల పాటు శాస్త్ర సామ్రాజ్యాన్ని ఐజాక్ న్యూటన్ ఏకఛత్రాధిపత్యంగా ఏలారని చెప్పారు. 300 ఏళ్లపాటు భౌతిక, గణిత శాస్త్రాల్లో అంతటి ప్రతిభా శాలి మరొకరు లేరన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పి.కామేశ్వరరావు, కొండపల్లి ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యతతో ఉపాధి పనుల పురోగతి...



**గుడ్లవల్లేరు:మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించబడింది. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అధ్యక్షత వహించి, గ్రామాలలో జరుగుతున్న పనుల పురోగతి, నిధుల వినియోగం, పనుల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. ఉపాధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు సమయానికి చెల్లింపులు చేయాలని సూచించారు. అలాగే పనులలో పారదర్శకత పాటిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు మార్గనిర్దేశం చేశారు.

## ఇంటిపన్నుల వసూళ్లు...



**గుడ్లవల్లేరు:మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని ఆంగలూరులో హౌస్ టాక్స్ కలెక్షన్ చేస్తున్న కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పన్ను వసూళ్లపై అవగాహన కల్పిస్తూ, సమయానికి టాక్స్ చెల్లించాలని ప్రజలకు ఎంపీడీఓ ఇమ్రాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు కూడా చురుకుగా పాల్గొన్నారు.

# మనిషి మనుగడకు నీరు ప్రాణాధారం.

**ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు**



**మచిలీపట్నం మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మనిషి మనుగడకు నీరు ప్రాణాధారం అని, ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన, సురక్షిత తాగునీటిని వినియోగించడం అత్యంత అవసరమని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. స్వచ్ఛమైన నీరు తాగడం ద్వారా అనేక రోగాల నుంచి దూరంగా ఉండవచ్చని ఆయన సూచించారు.మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో తాగునీటి ప్లాంటును ఆయన ప్రారంభించారు. మండుతున్న ఎండల్లో దాహార్తితో అలమటించే ప్రయాణికులకు రోజుకు సుమారు 1000 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో గత పదేళ్లుగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని అన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు అమెరికాలో నివసిస్తున్న రాడవరపు నాగేశ్వరావు అందించిన సహకారం ఉదారతకు ప్రతీకగా నిలుస్తుందని కొనకళ్ళ అభిప్రాయపడ్డారు. ప్లాంట్ నిర్వహణ కోసం ఐదు సంవత్సరాలపాటు సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని, సంబంధిత ప్రతినిధులకు ఆయన చేతుల మీదుగా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ, నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన చోట్ల ఇలాంటి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశేషంగా సహకరించిన కంచనపల్లి కృష్ణమోహన రావు దంపతులను ప్రజా రవాణా శాఖ తరపున కొనకళ్ళ నారాయణరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, ఫౌండేషన్ కార్యదర్శి కంచనపల్లి కృష్ణమోహన్ రావు, ఉపాధ్యక్షులు రేపల్లె వసంతరావు, పి. హరి రామకృష్ణ, కే. విజయ్, వేణు కుమార్, జి. రమాదేవి, ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి మైత్రి ఫౌండేషన్ ఆసరా ఆర్థిక సహాయం..



**మచిలీపట్నం మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక జలాల్‌పేటకు చెందిన పేద విద్యార్థిని అముదాలపల్లి రేణుకకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సహాయం అందించారు. బాలసాయి డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న రేణుక, తండ్రి పక్షవాతంతో మంచాన పడటంతో ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ప్రతిభను ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న దాత జి. సత్యనారాయణ ( డీజీఎం బెల్ కంపెనీ) ముందుకు వచ్చి, ఫౌండేషన్ ద్వారా రూ. 9,500/- ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా బెల్ యూనియన్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణుకుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఇప్పటివరకు నలుగురు పేద విద్యార్థులు తమ చదువును మధ్యలో ఆపకుండా ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. తమ పిలుపునందుకుని స్పందించిన దాత సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణ, సహకార్యదర్శి దీప్తి, సభ్యులు రమాదేవి, మాణిక్యాలరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ లైన్ కు శంకుస్థాపన చేసిన చైర్మన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 31(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డు ఇందిరా నగర్ దీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. సుమారు 5 లక్షల నిధులతో నూతనంగా విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం అందుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు చైర్మన్. ఈ కార్యక్రమంలో జనసేన కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, కో ఆప్షన్ సభ్యులు యర్రం శెట్టి నాని, తెలుగుదేశం పార్టీ నాయకులు అజయ్ స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు ఈసీహెచ్ఎస్ పోలీ క్లినిక్

**బొబ్బిలి, మార్చి 31 (వార్తా ప్రభ ప్రతినిధి).** మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు వైద్యసేవలు పొందేందుకు వీలుగా విజయనగరం సైనిక సంక్షేమ కార్యాల యంలో ఈసీహెచ్ఎస్ పోలీ క్లినిక్ సేవలు ప్రారంభమయ్యాయని మాజీ సైనిక సంక్షేమసంఘం అధ్యక్షుడు రేవళ్ల కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక పాతకోటలో సంఘం కార్యాల యంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లా డారు. వైద్యసేవల కోసం మాజీ సైనిక కుటుంబాల వారు విశాఖపట్టణం వెళ్లాల్సిన అవసరం లేకుండానే విజయనగరం లోనే క్లినిక్‌కు ఏర్పాటు చేశార న్నారు.

## బాణాసంచా పేలుడుతో ఉలిక్కిపడ్డ చల్లపల్లి .

**చల్లపల్లి: అవనిగడ్డ: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఉదయం పెద్ద శబ్దంతో బాణాసంచా పేలుడు జరగడంతో చల్లపల్లి ఉలిక్కిపడింది.తొలుత సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదానికి గురైందని భావించినా పేలుడు శబ్దం అధికంగా ఉండటం ,పొగ వ్యాపించడంతో కొద్ది సేపు ఎం జరిగిందో తెలియని వైనం. క్షణాల్లో పోలీసు స్టేషన్ నుండి హాహాకారాలు వినిపించడంతో ఎం జరిగిందో తెలుసుకునేందుకు అప్పటికే గుమిగూడిన జనం తమ వంతు సహకారం అందించి క్షతగాత్రులకు సేవలందించారు.సమాచరం అందుకుని ఆఘమేఘాలపై ఘటనాస్థలానికి చేరుకున్న సిఐ ఈశ్వరరావు తన వాహనంలో ,108 లో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి సిబ్బందికి ధైర్యం చెబుతూ అప్రమత్తం చేశారు.అవనిగడ్డ నుండి అగ్నిమాపక సిబ్బందిని రప్పించి , తండోపతండాలుగా తరలి వచ్చిన జనాన్ని అదుపు చేస్తూ పరిస్థితి చక్కదిద్దారు.ఒక దశలో బాంబు పేలిందన్న వదంతులు వ్యాపించాయి.అనధికార విక్రయదారుల వద్ద సీజ్ చేసిన బాణాసంచా కోర్టుకు తరలింపు క్రమంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిందని తెలియడంతో ఊహాగానాలకు తెరపడింది.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించలేక బెదిరింపులా?

**గన్నవరం, మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, రాజకీయ బెదిరింపులు, అధికారుల ఒత్తిడి అపాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వం మినిట్స్ ద్వారా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పందాలను అమలు చేయాలని కోరుతున్నారని, అవి అమలు చేయడానికి సమ్మె సందర్భంగా ఒప్పందం చేసుకున్న సంఘాల నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. బెదిరింపులకు ఉద్యమాలు ఆగవని, బెదిరింపుల వల్ల ఉద్యమాలు పెరుగుతాయనేది ప్రభుత్వం గ్రహించాలని అన్నారు.ఇది చాలదన్నట్లు కొన్ని చోట్ల కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ 'నా ప్రాజెక్టులో ధర్నాలు ఉండకూడదు', 'అరుపులు, నినాదాలు అసలే ఉండకూడదు' అని అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులను బెదిరించే ధోరణి మారాలని, మార్చుకోకపోతే పోరాటం ద్వారా సమాధానం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా ఒప్పందం చేసుకున్న సంఘాలతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను



అమలు చేయకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లవలసి వస్తుందని, దీనికి ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ నాయకులు ఎ. కనకదుర్గ, రమాదేవి, ఎం. సత్యవతి, ఎం. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం





**విజయవాడ, మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ డి. నాగేశ్వర రావు, సహాయ సమాచార ఇంజనీర్ టి. నాగేశ్వర రావుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, చీఫ్ ఇంజనీర్ ఓ.మధుసూదన్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులు శాఖాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ?డి.నాగేశ్వర రావు, టి. నాగేశ్వరావులు గత 38 ఏళ్లుగా శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారని, క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిబద్ధతతో విధులు నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. ?పూర్వపు రోజుల్లో మారుమూల గ్రామాలకు వెళ్లి రేడియో, టీవీ సెట్లను రిపేర్ చేయడం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడంలో వారికున్న అంకితభావాన్ని వక్తలు ప్రశంసించారు.ప్రజలతో,తోటి అధికారులతో మంచి సమన్వయం పాటిస్తూ, క్లిష్ట సమయాల్లో తక్షణమే స్పందించే తత్వం వారి ప్రత్యేకత అని పేర్కొన్నారు.అనంతరం పదవీ విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సన్మానించి, వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ప్రశాంతంగా సాగాలని సహోద్యోగులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, డి రమేష్, పి. వెంకట్ రాజ్ గౌడ్, ఆర్ఐఈ లు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజు, సహాయ సంచాలకులు నారాయణ రెడ్డి, రాజశేఖర్, వీరభద్రరావు, తిరుపాల్, మోహన్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ సుదర్శన్, జే ఏ ఓ నాగరాజు, పీఆర్వో రాంబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్రోల్, డిజిల్, గ్యాస్ లకు ఎలాంటి కొరత లేదు

- నూరు శాతం ఓటీపీ ద్వారానే ఇంటి వద్దనే గ్యాస్ సిలిండర్లు డెలివరీ
- త్వరలో పైప్డ్ నాచురల్ ద్వారా గ్యాస్ సరఫరాకు చర్యలు
- ఏమైనా ఫిర్యాదుల కోసం 1967 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇతర రాష్ట్రాలతో పొల్చుకుంటే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏపీలో పెట్రోల్, డిజిల్, గ్యాస్ లకు ఏవిధమైన కొరత లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరా లో కొరతలేదని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరా లపై అనేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతి రోజూ సరఫరా, డిమాండ్ పై డీలర్లు, అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదని, వదంతుల వల్ల ఐదు లక్షల బుకింగ్ లు ఒకేసారి జరగడంతో స్వల్ప బ్యాక్ లాగ్ ఏర్పడిందని, ప్రస్తుతం 2,70,000 సిలిండర్లను ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు గడవకముందే సిలిండర్ రీ-బుకింగ్ చేయడం సాధ్యపడదన్నారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఆన్ లైన్ బుకింగ్ ద్వారానే కేవలం ఓటీపీ తో ఇంటి వద్దకే సిలిండర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఏమైనా ఫిర్యాదుల కోసం 1967 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చు అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,510 రిటైల్ అవుట్‌లెట్లలో కేవలం 4 చోట్ల మాత్రమే సరఫరాలో లో కొంత ఇబ్బంది ఉందని, ఇది కేవలం ఆ డీలర్ల వ్యక్తిగత క్రెడిట్ సమస్యల వల్లే తప్ప, సరఫరా చైన్ లోపం కాదు అని అన్నారు. రాష్ట్రంలో రోజువారీ సగటు వినియోగం పెట్రోల్ 7,900 కిలో లీటర్లు, డీజిల్ 20,000 కిలో లీటర్లు ఉండగా, ప్రస్తుతం డీజిల్ సరఫరాను 8%, పెట్రోల్‌ను 2.4% అదనంగా పెంచడం జరిగిందన్నారు. ప్రజలు ఆందోళనతో ఫుల్ ట్యాంకులు చేయించుకోవాల్సిన అవసరం లేదు అని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. నాన్-డొమెస్టిక్ (కమర్షియల్) సిలిండర్ల కోటాను కేంద్ర ప్రభుత్వం 10% నుండి 70% కి పెంచిందని, దీనివల్ల హోటళ్లు, రెస్టారెంట్లు మరియు ఆసుపత్రులకు మరింత గ్యాస్ అందుబాటులోకి వస్తుందన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు చేస్తున్న 146 గ్యాస్ ఏజెన్సీలపై 6ఎ కేసులు నమోదు చేసి, 4,285 సిలిండర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, డీలర్ల అసోసియేషన్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సరఫరాను పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామన్నారు. ప్రజలు కూడా ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. డేటా షెరింగ్ ప్రతిరోజూ రెండుసార్లు జరుగుతుం దని, ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించి ప్రజలకు ఆటంకం లేకుండా చేస్తున్నామన్నారు. గల్ఫ్ లో జరుగుతున్న యుద్ధం వల్ల వచ్చే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశం ఉన్న ప్రాంతాలలో యల్.పి.జి నుంచి నాచురల్ గ్యాస్ కు మారాలని కోరుతున్నామన్నారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులను ఈ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకు వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. పది లక్షల మందిని ఇటువైపు మళ్లించేలా లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎం.జీ వైపు మారేలా చేస్తామన్నారు. సోషల్ మీడియా ప్రభావం ద్వారా అనేక వదంతులుతో ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని, అటువంటి వాటిని నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇస్తున్నారన్నారు.

## సామర్థ్యం, ఆసక్తికి అనుగుణంగా భవిష్యత్తు మార్గాలు ఎంచుకోవాలి

**ఆశయ స్ఫూర్తి ఫౌండేషన్ అవగాహన సదస్సులో వక్తలు**



**ఇబ్రహీంపట్నం, మార్చి 31(వార్తా ప్రభ ప్రతినిధి):**విద్యార్థులు తమ సామర్థ్యం, ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు మార్గాలను ఎంచుకోవాలని సూచించారు వక్తలు. కొండపల్లిలో ఆశయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు కెరీర్ మార్గదర్శక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొహమ్మద్ రేహ్మత్ అలీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, రష్యా కు చెందిన శాస్త్రవేత్త పి శారద, ప్రముఖ కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ ఎం యోగిత, ఎం. బాల లత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును ప్రణాళిక బద్ధంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. తమ మీతో సామర్థ్యం, వ్యక్తిగత ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని కోర్సులలో చేరి భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని అవగాహన కల్పించారు. భవిష్యత్తు పలు అవకాశాలు ఉన్న కోర్సుల గురించి వివరించారు.సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువత రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలో మంచి నడవడిక కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జి వీరాంజనేయులు, రాజేష్, పద్మ, స్వప్న,వెంకీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపల్ కమిషనర్ చొరవతో పన్ను చెల్లించిన వీటిపీఎస్

**48,53, 456 /-లు చెక్కు అందుకున్న మున్సిపల్ రెవెన్యూ అధికారులు**



**ఇబ్రహీంపట్నం, మార్చి 31(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ కి విటిపిఎస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నుంచి రావాల్సిన మూడు సంవత్సరాల బాకీ పన్నును మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు చొరవతో చెల్లించారు. మూడు సంవత్సరాల నుండి 23-26 గాను రావలసిన పను పెండింగ్ లో ఉంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ అధికారుల ద్వారా పన్ను బకాయిల వివరాలు తెలుసుకున్నారు. వీటిపిఎస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నుండి భారీ బకాయి ఉండటంతో అధికారులతో మాట్లాడి వెంటనే పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన వీటిపై అధికారులు మూడు సంవత్సరాల బాకీ పన్ను మొత్తం సుమారు 48,53, 456 చెక్కును మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ వెంకటరత్నం కు మంగళవారం అందజేశారు.

## తాళ్లూరి గిరినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు





**అనుమసముద్రంపేట మార్చి 31 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు కి జన్మదిన శుభాకాంక్షలను ఏ ఎస్ పేట మండల టిడిపి నేతలు తెలియజేశారు ఈ సందర్భంగా నెల్లూరులోని తాళ్లూరి గిరినాయుడు నివాసం కి వెళ్లి శాలువాలు కప్పి బొకే ను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఆయురారోగ్యాలతో సుఖశాంతులతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి పెద్దబి పురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి కుప్పురుపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు సురేష్ నాయుడు పైడి శ్రీనివాసులు నాయుడు మండలంలోని పలువురు టిడిపి నాయకులు కలసి తాళ్లూరి గిరినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 10లోగా చందనోత్సవం ఏర్పాట్లు పూర్తి

**దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశం**

**సింహాచలం, మార్చి 31 (వార్తాప్రభ)** చందనోత్సవం ఏర్పాట్లను ఏప్రిల్ 10వతేదీ నాటికల్లా పూర్తిచేయాలని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సింహగిరిపై జరుగుతున్న చందనోత్సవం ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసే క్యూలు ఎక్కడెక్కడ నుంచి ప్రారంభమవుతాయో ఆయా ప్రదేశాల్లో ఆయన క్షుణ్ణంగా పరిశీలన చేశారు.

## ఆసుపత్రి నుంచి
# సోనియా డిశ్చార్జ్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె పొట్ట, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌కు గురవ్వడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. తన ఆరోగ్యం మెరుపడిన తర్వాత మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మార్చి 24న చికిత్స కోసం సోనియాగాంధీ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు డాక్టర్ డి.ఎస్.రాణా, డాక్టర్ ఎస్. నంది, డాక్టర్ అరూప్ బసుల బృందం పర్యవేక్షణలో చికిత్స నందిం చడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆమెకు యాంటీ బయోటిక్స్ అందించాము. చికిత్సకు స్పందించి ఆమె కోలు కున్నారు. మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుంది అని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ వెల్లడించారు.

## నిన్న స్పెయిన్.. నేడు ఇటలీ
## ట్రంప్‌నకు షాకిస్తున్న దేశాలు




ఇరాన్‌పై యుద్ధం కొనసాగిస్తోన్న అమెరికాకు కొన్ని దేశాలు షాక్ ఇస్తున్నాయి. యుద్ధంలో పాల్గొనే అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేయడానికి ఇటలీ చర్యలు తీసు కుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. సిసిలీలోని తమ కీలక వైమానిక స్థావరాన్ని అమెరికా విమానాలు ఉపయోగించుకోవడానికి అనుమతి నిరాకరిస్తున్నట్లు ఇటలీ ప్రకటించింది. పశ్చిమాసియాకు వెళ్లే ముందు సిసిలీలోని వైమానిక స్థావరంలో యూఎస్ బాంబర్ విమానాలను నిలప డానికి అమెరికా..ఇటలీ అనుమతి కోరినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఈ కథనాలు వెలువడడం గమనార్హం. ఇటీవల స్పెయిన్ సైతం ఇదే తరహా ప్రకటన చేసింది. ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో పాలు పంచు కొనే విమానాలను తమ గగనతలంలో అనుమతించ బోమని ఆ దేశ రక్షణ మంత్రి మార్గరెటా రొబెల్స్ ప్రకటించారు. ఇరాన్‌పై దాడుల్లో జోక్యం చేసుకోవడానికి ఈయూ దేశాలు ఇష్టపడటం లేదు.

# ఎన్టీపీసీలో క్రీడా సంబరం!!

● ఘనంగా ప్రారంభమైన ఎన్టీపీసీ దక్షిణ ప్రాంత క్రీడలు ● ఘనంగా ఎన్టీపీసీ గీతం.. ఆకట్టుకున్న ట్రోఫీల ఆవిష్కరణ ● వాలీబాల్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్‌లో హోరాహోరీ పోరు ● బరిలో నిలిచిన సింహాద్రి, కుడ్గి, వల్లూర్, రామగుండం జట్లు ● క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనం ఈ క్రీడా వేడుక ● ఈడీ చందన్ కుమార్ సమంత





**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ ప్రాంతీయ క్రీడల పోటీలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఉన్నతాధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సభ్యులు, దక్షిణ భారత ప్రాంతంలోని వివిధ ప్రాజెక్టుల నుండి వచ్చిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ఆర్‌హెచ్‌క్యూ, సింహాద్రి, ఎన్‌టీఈసీఎల్ వల్లూర్, కూడ్గి, రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల జట్లు ఈ పోటీల్లో తలపడుతూ క్రీడా స్ఫూర్తిని చాటుతున్నాయి. ఈ ఏడాది ప్రధానంగా పురుషుల విభాగంలో వాలీబాల్, మహిళల విభాగంలో బాస్కెట్‌బాల్, ఉభయ విభాగాల్లో స్విమ్మింగ్ పోటీలను నిర్వహిస్తున్నారు. వేడుకల ప్రారంభంలో ఎన్టీపీసీ గీతాన్ని ఆలపించి, విజేతలకు అందజేసే ట్రోఫీలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ.... క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, బృంద స్ఫూర్తి, పట్టుదలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం క్రీడాకారులు క్రీడా ప్రమాణ స్వీకారం చేయగా, ఆకాశంలోకి రంగు రంగుల బెలూన్లను వదిలి, బాణసంచా వెలుగుల మధ్య క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడల ద్వారా వివిధ ప్రాంతాల ఉద్యోగుల మధ్య సోదరభావం, ఐక్యత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా తెలంగాణ ప్రాజెక్ట్ జీఎం ముకుల్ రాయ్ వందన సమర్పణ చేస్తూ, ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేయడంతో ప్రారంభోత్సవ వేడుక ఘనంగా ముగిసింది.


# విజయవాడలో 64 యోగిని చిత్రాల ప్రదర్శన అద్భుత-మంత్రి కందుల దుర్గేష్

### "ఏకా - ది వన్" జాతీయ స్థాయి సంచార చిత్ర ప్రదర్శనపై మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసలు



**విజయవాడ: మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో (చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియం) ఏర్పాటు చేసిన "ఏకా – ది వన్" జాతీయ స్థాయి సంచార చిత్ర ప్రదర్శనను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం సందర్శించారు. ప్రముఖ కళాకారిణి డాక్టర్ బీనా ఉన్నికృష్ణన్ రూపొందించిన 64 యోగిని చిత్రాలను ఆయన ఆసక్తిగా తిలకించి వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన 'వారాహి' యోగిని చిత్రపటాన్ని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాహనం పేరు కూడా 'వారాహి' కావడంతో, ఈ చిత్రపటం పట్ల సహజంగానే అందరిలో ఆసక్తి నెలకొందన్నారు. "వారాహి అమ్మవారు భయాన్ని, పరధ్యానాన్ని ఛేదించే ఒక గొప్ప రక్షక శక్తి. ఆమె అచంచలమైన ధైర్యానికి, స్పష్టతకు నిదర్శనమన్నారు. "లక్ష్య సాధనలో వారాహి చూపించే ఏకాగ్రత, ప్రతికూలతలను ఎదుర్కొనే తీరును ఈ చిత్రంలో అత్యద్భుతంగా ఆవిష్కరించారని కొనియాడారు. అదే విధంగా మిగితా కళాఖండాలపై మంత్రి దుర్గేష్ ప్రశంసలు కురిపించారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని, తంత్ర విద్యలోని లోతును నేటి తరానికి పరిచయం చేసేలా ఈ ప్రదర్శన ఉందని మంత్రి కొనియాడారు. ప్రపంచంలోనే ఒకే కళాకారిణి 64 మంది యోగినీలను పూర్తిస్థాయి సమకాలీన చిత్రాలుగా రూపొందించడం ఇదే మొదటిసారి అని ఆయన అన్నారు.. ప్రతి యోగిని స్వరూపం ఒక విశిష్టమైన స్త్రీ శక్తికి ప్రతిరూపమని, సమాజంలోని చెడును కడిగివేసే సందేశం ఈ చిత్రాల్లో ఉందని పేర్కొన్నారు. కళారంగంలో లింగ వివక్ష లేని సమాజం కోసం, వెనుకబడిన కళాకారుల సాధికారత కోసం కృషి చేస్తున్న డాక్టర్ బీనా ఉన్నికృష్ణన్‌ను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఈ చిత్రాల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆమెను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. లోక కళ్యాణార్థం సమాజంలో కుళ్ళను కడిగి వేయడం, సమస్యలు, చెడును అధిగమిచడం తదితర ఉద్దేశ్యంతో మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ తప్పక సందర్శించాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రాచీన ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని నేటి సామాజిక సంభాషణ లోకి తీసుకువచ్చే ఒక సమకాలీన కళాత్మక వివరణగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. ఈ సందర్భంగా యోగిని కాళీ, వారాహి, గంగ, కామాక్షి, మహేశ్వరీ, మాతంగి, జాంబవతి, విరాజ, గౌరీ, వరుణి, యమున, నర్మద, తార, చండి, కాత్యాయనీ, మహాలక్ష్మి తదితర అన్ని చిత్రాలను ఆసక్తిగా తిలకించారు.. శక్తి స్వరూపిణీ పాత్రలు పోషించే తీరును ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తు చేసుకున్నారు.. ఈ సంచార ప్రదర్శన 16 రాష్ట్రాల్లో, 81 రోజుల పాటు, 10 వేల కిలోమీటర్ల మేర సాగుతుందని కళాకారిణి ఉన్ని కృష్ణన్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఈ ప్రదర్శన జరుగుతున్న 15వ రాష్ట్రమన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ఈ ప్రదర్శనకు వచ్చి తన విలువైన సందేశాన్ని ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్ పర్సన్ పాల్గొన్నారు.

## ఏపీకి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కు ఐదు జాతీయ అవార్డులు
### సుపరిపాలన ఫలితమేనన్న సీఎం



**అమరావతి, మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన నేషనల్ పంచాయత్ అవార్డ్స్--2025లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐదు ప్రతిష్టాత్మక అవార్డులు సాధించింది. గ్రామీణ పాలన, అభివృద్ధి రంగాల్లో రాష్ట్రం సాధించిన పురోగతికి ఇది నిదర్శనం అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కింద అనకాపల్లి జిల్లా నాతవరం మండలం శృంగవరం గ్రామపంచాయతీ సుపరిపాలన విభాగంలో మొదటి స్థానం సాధించింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాలెం మహిళా స్నేహపూర్వక పంచాయతీ విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం చెమ్ముల్లపల్లి పేదరిక నిర్మూలన-జీవనోపాధి విభాగంలో రెండో స్థానం సాధించగా, ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం గుండమాల మౌలిక సదుపాయాల విభాగంలో మూడో స్థానం పొందింది. అదనంగా, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కింద చిత్తూరు జిల్లా కుప్పం మండలం సమగ్ర అభివృద్ధి విభాగంలో జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించింది. ఇతర విభాగాల్లో కూడా రాష్ట్ర పంచాయతీలు మంచి ప్రతిభ కనబరిచాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దోనివానిలక్ష్మీపురం గ్రామపంచాయతీ చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో షార్ట్‌లిస్ట్ కాగా, అనంతపురం జిల్లా గూటి మండలం లచ్చెనపల్లి క్లీన్ ఢ గ్రీన్ విభాగంలో పరిశీలనకు వచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాఖను అభినందించారు. గ్రామాభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. గత 21 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలన, సంస్కరణల ఫలితంగానే ఈ అవార్డులు సాధ్యమయ్యాయని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖను ముందుకు నడిపిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ , ఇతర అధికారులను, సిబ్బందిని సీఎం అభినందించారు. భవిష్యత్తులో కూడా గ్రామ స్వరాజ్య లక్ష్య సాధనలో రాష్ట్రం మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## దాతృత్వానికి చిరునామా బింగి మహేశ్...
### సీనియర్ కరాటే మాస్టర్ ఎం.ఏ మన్నాన్.

**రాజన్న సిరిసిల్ల, మార్చి31: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 35వ వార్షికోత్సవం సందర్భంగా ఆ అకాడమీలో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు కొన్ని సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కరాటే రంగాన్ని ప్రోత్సహిస్తున్న బింగి మహేశ్ ను ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 35 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ తో పాటు డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె.వసంత్ కుమార్ అకాడమీ డిస్ట్రిక్ట్ చీఫ్, సీనియర్ కరాటే మాస్టర్,సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ మన్నాన్ తన బ్లాక్ బెల్ట్ శిష్య బృందంతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బింగి మహేష్ సహాయ సహకారాలు విద్యార్థుల కరాటే రంగ అభివృద్ధికి వారి యొక్క భవిష్యత్ జీవితానికి ఎంతో ఎంతో ప్రోద్బలాన్నిస్తున్నాయని వారు అన్నారు. కరాటే అకాడమీకి విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లవేళలా బింగి మహేష్ సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని వారు పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తు ము మధు, కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, కొండ శేఖర్, అన్నారం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, మైలారం రాము, కరాటే సీనియర్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
### శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

**నారాయణపేట మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నారాయణపేట: దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో గా విధులు నిర్వహిస్తున్న బాలప్ప నేడు పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆయన పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన ఖ బాలప్ప సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ స్టాఫ్ కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు. బాలప్ప 1992 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, అంచలంచలుగా పీసీ, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో పదోన్నతీ పొంది, మొత్తం 10 పోలీస్ స్టేషన్లలో 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించి, దామరగిద్ద పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య మణెమ్మ 04 గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, విజయ్ భాస్కర్, ఎస్ఐలు రాజు, నరేష్, సీనియర్ అసిస్టెంట్ అశోక్, అల్లుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగం బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

● నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందరికీ అందాలి ● సూర్యఘర్, కుసుమ్, ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయండి ● ప్రతీ నియోజకవర్గంలో 'మోడల్ సోలార్ విలేజ్' ● వినియోగదారుల సంతృప్తి స్థాయి 90 శాతానికి పెరగాలి ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్





**అమరావతి: మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సీపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ తో పాటు నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి గొట్టిపాటి సచివాలయంలో మంగళవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, అగ్రికల్చర్ కనెక్షన్లు, లో ఓల్టేజ్ సమస్యలపై అధికారులతో సమీక్షించారు. పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ మొదలయ్యేనాటికి మంజూరు చేయాలన్నారు. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ భారాలను, నష్టాలను తగ్గించుకోవడానికి సోలార్ వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికో మోడల్ సోలార్ విలేజ్ ను అభివృద్ధి చేయాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా వినియోగదారుల సంతృప్త స్థాయిని 90 శాతానికి పెంచాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

**ముందుగా ఏపీసీపీడీసీఎల్, నెడ్ క్యాప్ అధికారులతో...** సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ముందుగా సీపీడీసీఎల్, నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించిన ఆయన, సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా., వినియోగదారుల అనుమతితో పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి జిల్లాలోనూ అధికారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని సూచించారు. మెటీరియల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ కనెక్షన్లతో పాటు వేసవి ముగిసే నాటికి ప్రతి నియోజకవర్గంలో కనీసం 6 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా, వచ్చే నాలుగు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లను పూర్తి చేయాలని మంత్రి పేర్కొన్నారు. సోలార్ ప్యానెల్స్ వినియోగం, పీఎల్ఎఫ్ పెంచేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపిన మంత్రి గొట్టిపాటి.. పీఎం కుసుమ్ పనులను వేగవంతం చేయాలని, భూ కేటాయింపుల విషయంలో జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం మంజూరు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల్లో కొనుగోలుదారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల సహకారంతో కేసులు నమోదు చేయించాలని సూచించారు. లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే 980 ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు.

**ఎస్పీడీసీఎల్ పరిధిలో.....**సచివాలయంలో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి ఎస్పీడీసీఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రి గొట్టిపాటి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో మూడు నెలల్లో ఆర్డీఎస్ఎస్ పనులను పూర్తి చేయాలన్నారు. పీఎల్ఎఫ్ ను పెంచే దిశగా వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్, అగ్రికల్చర్ కనెక్షన్లు, లో ఓల్టేజ్ సమస్యలపై ఆరా తీసిన మంత్రి వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికి ఎంతో ఉపయుక్తమైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను గత ప్రభుత్వం ఉపయోగించుకోలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపడుతున్న సూర్యఘర్ పనుల్లో అత్యధిక నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పీఎం సూర్యఘర్, కుమమ్ పథకాల ద్వారానే ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఆటంకాలు తొలగించి ఆలస్యం లేకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చూడటం ద్వారా వినియోగదారుల సంతృప్త స్థాయి పెంచవచ్చని తెలిపారు. అదే విధంగా వినియదారుల సమ్మతి మేరకు మాత్రమే స్మార్ట్ మీటర్లను బిగించాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. సమీక్షల్లో సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్, డైరక్టర్లు, నెడ్ క్యాప్ అధికారులతో పాటు ఇంధన శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు హుండీ ఆదాయం 76 లక్షలు




**పెనుగంచిప్రోలు,మార్చి 31 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు.48 రోజులకు గాను శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సాధారణ ఖాతా ద్వారా 76,38,287/- రాగా. మిశ్రమ బంగారం 20 గ్రాములు,మిశ్రమ వెండి 375 గ్రాములు వచ్చిందని,అలాగే విదేశీ కరెన్సీ యూఎస్ ఎ 34,సౌదీ రియల్స్ 5,మలేషియా రింగ్గిట్స్ 8,ఆస్ట్రేలియా డాలర్స్ 175 వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వహణా ధికారి ప్రకటన చేశారు,ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి జయ ప్రకాష్ బాబు, కార్యనిర్వాహణ అధికారి బి.వి సుబ్బారావు,డిప్యూటీ కమిషనర్ మరియు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేశ్వర రెడ్డి,దేవస్థాన సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చే స్థాయిలో అమ్మాయిలు క్రీడలలో రాణించాలి

**గుంటూరు,మార్చి 31 (వార్తాప్రభ) :** అస్మిత ఖేలో ఇండియా వారి ఆధ్వర్యంలో అస్మిత జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ 2025-2026 సంవత్సరానికి సంబందించి అండర్ 19 బాలికల వాలీ బాల్ పోటీలు గుంటూరు టి జె పి యస్ కళాశాల లో ఈరోజు నిర్వహించడం జరిగిందని గుంటూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు జరిగిన ఈ క్రీడాపోటీలకు ముఖ్య అతిధిగా జిమ్నాస్టిక్ స్టేట్ జెనరల్ సెక్రటరీ ఎన్ సుబ్బారావు విచ్చేశారు. వీరు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృడంగా ఉండే శక్తి క్రీడల ద్వారా సంక్రమిస్తుందని అంతే కాకుండా స్పోర్ట్స్ కోటాలో త్వరగా ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు. గౌరవ అతిధి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ ఆధునిక మహిళల చరిత్రను తిరగ రాస్తుంది అన్న గురజాడ మాటలను గుర్తుకు తెచ్చుకుని అన్ని రంగాలలో రానించాలని, ఆటలలో గెలుపోటములు కాకుండా ప్రయత్నం ముఖ్యమైన అంశమని, ఆ ప్రయత్నానికి మీ కష్టం తోడైతే విజయశీ వస్తుందని చెప్పారు. సీనియర్ వాలీ బాల్ క్రీడాకారిణి డాక్టర్ గార్గి తుషారిక మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో కూడా అమ్మాయిలు పాల్గొని దేశానికి గొప్ప పేరు పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని చెప్పారు. షబ్బీర్ అహమ్మద్ మాట్లాడుతూ క్రీడల ద్వారా జీవితంలో గొప్ప స్థితికి చేరుకోవచ్చుని, క్రీడల ద్వారా నేను



ఉపాధి అవకాశాన్ని పొందానని చెప్పారు. ప్రముఖ అతెల్టిక్స్ కోచ్ ఆర్ శివాజీ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమ శిక్షణ, ప్రణాళిక, ఆరోగ్యం వంటివి అలవడుతాయని చెప్పారు. ఈ క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో మొత్తం 18 జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలలో ప్రధమ స్థానం కేంద్రీయ విద్యాలయం ( సత్తెనపల్లి ), ద్వితీయ స్థానం జి ఆర్ సి ఆర్ కె శ్రీ చైతన్య స్కూల్ (పెదకూరపాడు ), తృతీయ స్థానం జెడ్ పి ఏ స్కూల్ (ముప్పాళ్ల ) వారు కైవసం చేసుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం బహుమతులు అందించారు.

# సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో లయన్ కలపాల రంగారావు, ఉషారాణి ఆధ్వర్యంలో జీవధ్వజ శిఖర ప్రతిష్ఠా మహోత్సవం




**హనుమాన్ జంక్షన్,మార్చి 31 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని వేలేరు గ్రామముఖ ద్వారం వద్ద ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో హనుమాన్ జంక్షన్ కు చెందిన లయన్ కలపాల రంగారావు,ఉషారాణి, కుమారుడు రవి కిరణ్, కుమార్తె రాధిక అధ్వర్యంలో జివద్వజ శిఖర ప్రతిష్టా మహోత్సవం ఏప్రిల్ 1 వ తేదీ ఉదయం 9 గంటల 22 నిముషాలకు జరుగుతుందని శ్రీమాన్ మారేపల్లి శ్రీనివాసాచార్యులు తెలిపారు.ఉదయం 5 గంటలకు మంగళవాయిద్య గోష్ఠి, మృదంగం,వేణువాదనం, ఉదయం 8 గంటలకు గోపూజ,విశేషపూజలు, పూజావిధానాలు,మాతృ కుంభాభిషేకాలు, మండలార్చన, యంత్రార్చన,పఠనాది కార్యక్రమాలు,నిత్య హోమములు,వేదపారి గణపత్యము, ధాన్యాభిషేకము, రుద్రాభిషేకము జరుగుతుందని చెప్పారు .ఉత్తరాభిముఖ నక్షత్రయుక్త పుణ్యకాలంలో లక్ష పుష్పార్చనము నందు యంత్ర స్థాపన, దేవతా విగ్రహ ప్రతిష్ట మహోత్సవము జరుగును. అనంతరం కళ్యాణము, కుంభ దర్శనం, ధ్వజ దర్శనం మహోత్సవములు,విశేష శాంతి కార్యక్రమం, మహానైవేద్యము, పంచామృత స్నానము అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాలను కలపాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మార్చి 28 వ తేదీ నుండి లయన్ కలపాల ఆధ్వర్యంలో వేదపండితుల పర్యవేక్షణలో హోమాలు, పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిష్ట సేవాచార్యులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ వేదాల వెంకట చార్యులు బృందం తో పాటు ఆలయ అర్చకులు నిర్వహణలో ఈ కార్యక్రమం జరగుతుంది.

# ఈ చాంప్స్ ఆధ్వర్యంలో ఘనంగా నారాయణ "గ్రాడ్యుయేషన్ డే వేడుకలు"




**గన్నవరం/హనుమాన్ జంక్షన్, మార్చి 31 (వార్తాప్రభ) :** గన్నవరం స్థానిక విద్యానగర్ లో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల దినోత్సవం) వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాల విద్యను అందుకోవడానికి విద్యార్థులు ఈ గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొని సందడి చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కోట్లు, టోపీలు, రోలింగ్ సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ను అందజేశారు ముఖ్య అతిథి శ్రీమతి వాణి మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడం లో నారాయణ ఈ చాంప్స్ అందిస్తున్న శిక్షణ అభినందనీయం. నేటి బాలలే రేపటి పౌరులని వారి పునాది బలంగా ఉండాలని తెలియజేశారు తమ పిల్లలు సాధించిన ఈ ప్రతిభను చూసి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు పాఠశాల అందిస్తున్న నాణ్యమైన విద్య క్రమశిక్షణ మరియు వ్యక్తిగత శ్రద్ధ పట్ల ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ భాషా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పిల్లలను సిద్ధం చేయడమే మా లక్ష్యం ఈ చాంప్స్ విద్యా విధానం కేవలం చదువునే కాకుండా క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందింప చేస్తుందని తెలియజేశారు పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి మా పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో నారాయణ విద్యార్థులు ఎంతో ఉన్నతంగా ఎదుగుతారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ చాంప్స్ R&D హెడ్ శ్రీమతి వాణీ , ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శ్రీమతి లియోని , పాఠశాల ఏ.జి.యం. సత్తి రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ భాషా , ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి శిరీష , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమర రాజాలో 9మంది విద్యార్థులకు కొలువులు....

## - రూ.2.94లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశాలు...



**గుడ్లవల్లేరు,మార్చి 31 (వార్తాప్రభ) :** అమర రాజా క్యాంపస్ డ్రైవ్‌లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్‌కు చెందిన 9మంది విద్యార్థులకు రూ.2.94లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమ, మంగళ వారాల్లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో నిర్వహించిన క్యాంపస్ నియామక కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ నియామక ప్రక్రియలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం నుండి ఆరుగురు, మెకానికల్ విభాగం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికై ఉద్యోగాలను సాధించారు. ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.2.94 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభించాయి. కొలువులు సాధించిన ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విద్యార్థులను, ఈ ప్రాంగణ ఎంపికలు జరగడానికి ముఖ్య కారకులైన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్‌ని, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించిన విభాగాధిపతులు, అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ -- కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో -- సెక్రటరీ -- కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి. రామాంజనేయులు, ప్రిన్సిపాల్ రాజశేఖర్ అభినందించారు.

# వసంత ఉత్సవాల ఊరేగింపు ప్రారంభించిన ఏ.ఎస్.ఐ. సామినేని




**పెనుగంచిప్రోలు,మార్చి 31 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో మంగళవారం శ్రీ రామ నవమి వసంత ఉత్సవాల సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామంలో బైపాస్ రోడ్డు నందు రాగిశెట్టి సెంటర్ వద్ద ఏర్పాటు చేయబడిన శ్రీ రామనవమి పందిరి లో ఉన్న స్వామి వారు వసంత ఉత్సవాలకు బయలుదేరిన ఉత్సవ బండిని కొబ్బరికాయ కొట్టి పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సామినేని నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అల్లర్లు లేకుండా స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయ వృతి పవిత్రమైనది



**కృత్తివెన్ను,మార్చి 31 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు మంగళవారం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కళ్యాం విజయ్ కుమార్ పదవీ విరమణ సభ లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విజయ్ కుమార్ మంచి వ్యక్తి అని,28 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి లో వివాదరహితునిగా స్నేహశీలిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఎం ఈ ఓ 2 ప్రసాదరావు మాట్లాడుతూ విజయ్ కుమార్ సేవలను గుర్తు చేసుకొన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్య క్రమంలో పాల్గొని విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో యేసు పాదం జాన్సన్మురళీకృష్ణ త్రివేణి ప్రభ రేఖ దుర్గా జ్యోతి చంద్రమోహన్ యేసు బాబు జగన్మోహన్ రావు రంగనాయకులు ఆదినారాయణ పురుషోత్తం వి శ్రీనివాసరావు రాజమోహన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# కొండలమ్మకు భాగ్యలక్ష్మి సేవలు ఎనలేనివి...



**గుడ్లవల్లేరు,మార్చి 31 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్‌గా కె.భాగ్యలక్ష్మి 19ఏళ్లగా ఎనలేని సేవలు అందించి మంగళవారం పదవీ విరమణ చేశారు. అమ్మవారి సన్నిధిలో భాగ్యలక్ష్మికి పదవి విరమణ సన్మాన సభను దేవస్థాన చైర్మన్ ఈడే విష్ణు వెంకట మోహన్‌రావు(మోహన్) ఏర్పాటు చేశారు. ఆమెను ధర్మకర్తలు, ఈఓ ఆకుల కొండలరావు, ఆలయ తొలి మేనేజర్ జక్కా ధర్మారాయుడు, సిబ్బంది, దుకాణదారులు, గ్రామస్తులు తదితరులు దుశ్శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలను అందించారు



గుడివాడ జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్ పుట్టినరోజు సందర్భంగా 8వ వార్డ్ జనసేన నాయకులు తోట వెంకటేష్, తాటికొండ వెంకటరావు మరియు పడాల పూర్ణల ఆధ్వర్యంలో త్రినాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన నాయకులు పెద్దయదార సర్పంచ్ గల్లా తిమోతి, జనసేన పార్టీ 8వ వార్డు ఇంచార్జ్ పడాల పూర్ణ, తోట వెంకటేష్, తాటికొండ వెంకట రావు, సాయి పవన్, సుధాబత్తుల వెంకటేష్, గుండు వెంకట్రావు మరియు వీరమహిళలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :**

# సింహాద్రిపురం గ్రామంలో కుష్టి వ్యాధి నిర్మూలన స్క్రీనింగ్ కార్యక్రమం



**కిర్లంపూడి,మార్చి 31 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో మంగళవారం కుష్టి వ్యాధి నిర్మూలన స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు. కాకినాడ డిఎం అండ్ హెచ్ వో ఆఫీసు నుండి లెపర్సి విభాగం నుండి డిపి ఎంవ్వోలు లక్ష్మణరావు జిఅప్పలరాజు ఎల్ వివి ఎస్ .శ్రీనివాసరావు డాక్టర్ భరత్ విచ్చేశారు. సింహాద్రిపురం గ్రామంలో సుమారు 3000 మంది జనాభాకు గాను 20 మంది వైద్య బృందాలు మూడు టీమ్ లు గాఏర్పడి కుష్టి వ్యాధి మచ్చలను గుర్తించేందుకు స్క్రీనింగ్ వైద్య పరీక్షలు గ్రామస్తులకు నిర్వహించారు. కృష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అనేక మంది గ్రామ ప్రజలు ఈ స్క్రీనింగ్ కమిటీ ఉద్దేశాలను గుర్తించి గ్రామంలో ఉన్నటువంటి అనుమానంగా ఉన్నటువంటి రోగులను పరిశీలించి టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సాయి హేమాంజలి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వర రావు కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** మేరీ స్టెల్లా కళాశాల ఎం.బి.ఎ. డిపార్టుమెంటువారు నిర్వహించిన సమన్వాయ్ 2026 నేషనల్ లెవెల్ మేనేజ్ మెంట్ మీట్ నందు అక్కినేని నాగేశ్వర రావు కళాశాల ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బ్రాండ్స్ స్పేర్ అనే ఈవెంట్లో ఎం. భవ్య, సి.హెచ్. భవ్య, ఎ.హెచ్. ఎన్.ఎస్. ఎస్. లక్ష్మి ద్వితీయ స్థానం కైవసం చేసుకొన్నారని మరియు ఎం.బి.ఎ. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫిల్మి హంగామా అనే ఈవెంట్లో బండి పల్లవి, నక్క సాయి భరత్, తృతీయ స్థానాన్ని కైవసం చేసుకొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ ఈ సందర్భముగా తెలియజేసారు. ఎం.బి.ఎ. విభాగాదిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల మాట్లాడుతూ దాదాపు 70 కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సమన్వాయ్ 2026 నేషనల్ లెవెల్ మేనేజ్ మెంట్ మీట్ హాజరు కాగా దానిలో మన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా వుందని తెలియజేసారు. ఈ సందర్భముగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. అధ్యాపకులు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం




**కిర్లంపూడి,మార్చి 31 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురం గ్రామ పంచాయతీలో పాలకవర్గం సభ్యులకు మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. సర్పంచ్ మందేటి వీరలక్ష్మి పెద్దిరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఉప సర్పంచ్ నేలపాటి వెంకటలక్ష్మి తో సహా వార్డు సభ్యులు అందరికి శాలువాలు ,పూలమాలలు వేసి ,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.సర్పంచ్ లు పదవీకాలం ముగియ నుండడంతో ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఐదు సంవత్సరాల పాటు సహకరించిన పాలకవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నామసాని తాసు, కానూరి కాసులు, సోము పెద్ద గొడె బాల, ఓలేటి రాజేశ్వరరావు, ఉమ్మిడి నాగ దొర, వనపర్తి వీరభద్రరావు, రాసన బోయిన శ్యామ్, నక్కా సత్యనారాయణ, నాగోజ్ శివ, గొల్లపల్లి చక్రధర్, మందేటి ముంగర్లయ్య,పురం హరీష్, గండికోట నాగేశ్వరరావు, మందేటి డేవిడ్ రాజు, గుద్దాటి అబ్బాయి ,సిహెచ్. చిన్న లష్కరు,గండికోట అప్పన, జలసూత్రపు వెంకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్ని, పంచాయతీ అభివృద్ధి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు: హైదరాబాద్ వాతావరణ కేంద్రం



**హైదరాబాద్,మార్చి 31 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు, రేపు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రేపు కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్ లో బాణాసంచా పేలుడు..

● ఎస్ఐ సహా ఐదుగురు సిబ్బందికి గాయాలు. ●తీవ్ర గాయాలైన ఎస్ఐ , కానిస్టేబుల్ , హోం గార్డును మెరుగైన చికిత్స కోసం ఎన్ ఆర్ ఐ కి తరలింపు. ●మరో ఇద్దరు సిబ్బంది కి స్థానికంగా చికిత్స. ● పేలుడు ధాటికి ధ్వంసమైన ఎస్ఐ వాహనం, స్టేషన్ భవనం. ● ఘటనాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు , ఎంఎల్ఏ బుద్ధప్రసాద్.






**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది.గతంలో అనధికార విక్రయదారుల వద్ద సీజ్ చేసిన బాణాసంచా కోర్టుకు తరలించే క్రమంలో ప్రమాదవశాత్తు పేలుడు జరిగింది.ఉదయం షుమారు పది గంటల సమయంలో పెద్ద శబ్దం తో సంబంధించిన పేలుడు ఘటనలో చల్లపల్లి ఎస్ఐ డి.దుర్గాంజనేయులు , కానిస్టేబుల్ అబ్దుల్లా, హోం గార్డు నాగరాజు తీవ్రంగా గాయపడగా హెడ్ కానిస్టేబుల్ తేజ , మహిళా కానిస్టేబుల్ పార్వతి గాయపడ్డారు.ఒక్కసారిగా సంభవించిన పేలుడు ధాటికి స్టేషన్ భవనం , ఎస్ఐ వాహనం ధ్వంసమయ్యాయి.పెద్దశబ్దంతో పేలుడు సంభవించడంతో కొద్దిసేపు ఏం జరిగిందో తెలియని పరిస్థితి.పెద్ద ఎత్తున జనం స్టేషన్ వద్దకు చేరడంతో పరిసరాలు రద్దీగా మారాయి.ప్రమాదంలో గాయపడ్డ వారిని సిఐ ఈశ్వరరావు వాహనంలో ,108 లో హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయపడిన ఎస్ఐ డి.దుర్గాంజనేయులు , కానిస్టేబుల్ అబ్దుల్లా, హోం గార్డు నాగరాజు లను మెరుగైన వైద్యం కోసం మంగళగిరి లోని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు.

**ఘటనాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ..** పేలుడు సమాచారం తెలుసుకున్న కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కొద్దిసేపటికే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.క్లూస్ టీమ్ , ప్రత్యేక బృందాలను రప్పించి విచారణ వేగవంతం చేశారు.సిబ్బందికి ధైర్యం చెప్పారు.

**బాణాసంచా పేలుడు ఘటన దిగ్భ్రాంతి కలిగించింది-మండలి బుద్ధప్రసాద్..** చల్లపల్లి పోలీస్ స్టేషనులో బాణాసంచా పేలుడు ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి పోలీస్ స్టేషనులో దీపావళి టపాసుల పేలుడు ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పేలుడు ధాటికి గురై ధ్వంసమైన ఎస్ఐ కారు, స్టేషన్ భవనం, భీతావహంగా మారిన పరిసరాలు పరిశీలించారు. ఘటనా స్థలంలో పగిలిపోయిన కుండీలు, స్టేషన్ వరండాలో దెబ్బ తిని పలు చోట్ల కాలిపోయిన రిసెప్షన్ కౌంటర్, పగిలిపోయిన ఎస్ఐ గది డోర్, దెబ్బ తిన్న వెనుక గుమ్మం, వరండా పక్క గదిలో ఊడిపోయిన సీలింగ్ పరిశీలించారు. చల్లపల్లి సీఐ కే.ఈశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ పామర్తి గౌతమ్ కుమార్ ఘటన జరిగిన తీరును ఎమ్మెల్యేకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన చల్లపల్లి ఎస్ఐ డీ.దుర్గా ఆంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, కానిస్టేబుల్ డీ.నాగరాజులకు ఎక్కువ గాయాలు కాగా వారిని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. స్వల్ప గాయాలకు గురైన హెడ్ కానిస్టేబుల్ తేజ, కానిస్టేబుల్ శివపార్వతి చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దీపావళి టపాసులు కోర్టుకు తరలించే క్రమంలో ప్రమాదవశాత్తు సంభవించిన ఈ ఘటనలో ఎస్ఐ సహా ఐదుగురు పోలీస్ సిబ్బంది గాయాలకు గురికావడం బాధాకరం అన్నారు. వారిలో ఎవరికీ ప్రాణాపాయం వాటిల్లకపోవడం అదృష్టం అన్నారు. పేలుడు ధాటికి భవనంలోని అన్ని గదులు దెబ్బ తిన్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రమాద ఘటనలో క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ తేజ, మహిళా కానిస్టేబుల్ శివపార్వతిలను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## బాణాసంచా పేలి పోలీస్ సిబ్బంది గాయపడటం బాధాకరం -రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

● ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో ఎస్ఐ, కానిస్టేబుళ్లను పరామర్శించిన మంత్రి రవీంద్ర, వీరంకి గురుమూర్తి, మండలి వెంకట్రామ్ ,విక్కుర్తి శ్రీనివాస్.



**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** బాణాసంచా పేలి పోలీస్ సిబ్బంది గాయపడటం బాధాకరం అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం చల్లపల్లి పోలీస్ స్టేషనులో బాణాసంచా పేలిన ఘటనలో తీవ్ర గాయాలకు గురై మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చల్లపల్లి ఎస్ఐ డీ.దుర్గా ఆంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, కానిస్టేబుల్ డీ.నాగరాజులను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఎస్ఐ, కానిస్టేబుళ్లకు అందిస్తున్న చికిత్స, వారి పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

## చల్లపల్లి పోలీస్ స్టేషన్ పేలుడు ఘటన దురదృష్టకరం. క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి వాసంశెట్టి సుభాష్.



**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, మంగళగిరిలోని ఎన్.ఆర్.ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు పోలీసు సిబ్బందిని మంత్రి ఈరోజు స్వయంగా పరామర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీసుల ఆరోగ్య పరిస్థితిని మంత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తో కలిసి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు,బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అడిషనల్ ఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,డీన్ డాక్టర్ లక్ష్మీ మంత్రితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల వేతనాలు పెంచేవరకు ఉద్యమిస్తాం

● అంగన్వాడీ కార్యకర్తలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి ● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్





**మైలవరం,మార్చి 31 (వార్తాప్రభ) :** అంగన్వాడీల వేతనాలు పెంచేవరకు ఉద్యమిస్తామని కోరుతూ సిఐటియు ఆధ్వర్యం లో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మైలవరం సిడిపివో కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం నిరసన చేపట్టారు.అంగన్వాడీ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు మార్చి 31 తారీఖున సాయంత్రం 4 గంటల నుంచి ప్రాజెక్టు కార్యాలయాలవద్ద నిరసన కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మైలవరం సిడిపివో కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు యుడిసికి వినత పత్రం అందజేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యుటి గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకి ఇచ్చిన గైడ్లెన్స్ జీవో 5 ని సవరణ చేయాలని, పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్ ని మెయిన్ సెంటర్ గా మార్చాలని, మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1.4 లక్షలమంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పేద గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకి అనేక సేవలందిస్తున్నారని తెలిపారు. ఐసిడిఎస్ పథకం ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిందని,ఈ యాభైళ్ళ కాలంలో ఐసిడిఎస్ సేవలు వలన సమాజానికి మేలు జరిగిందని అనేక స్వచ్ఛంద సంస్థలు, సుప్రీంకోర్టు తీర్పులు చెప్పాయన్నారు.సమాజానికి ఉపయోగ పడుతు న్న ఐసిడిఎస్ పథకాన్ని బలోపేతం చేయాలని, ఈ పథకంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లను మూడో తరగతి ఉద్యోగులుగా ,హెల్పర్ల ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఇటీవల గుజరాత్ హైకోర్టు తీర్పు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు.2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీ లకు గ్రాడ్యుటి అమలు చేయాలని కోర్టు తీర్పు చెప్పిందన్నారు.ఈ రెండు తీర్పులను అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదనీ,అలాగే ఐసిడిఎస్ కి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో అరకొర నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల పెరగలేదని 42 రోజులు సమ్మె ముగింపు సందర్భంగ అంగన్వాడీ లకు 2024 జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకమైన మినిట్స్ ఉందని,ఈ ప్రభుత్వం వచ్చి 20 నెలలు దాటినా నేటికీ అంగన్వాడీల వేతనాల గురించి ప్రభుత్వం మాట్లాడకపోవడం బాధాకర మన్నారు. గ్రాట్యూటీ జీవో ఇచ్చిన నేటికీ అమలు కావట్లేదనీ,మట్టి ఖర్చులు జీవో అమలు చేయటానికి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు.ఇంకా సగం మంది మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా అప్ గ్రేడ్ కాకుండా మిగిలిపోయారని, దీనిపై దశలవారీగా అనేక సార్లు ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు.బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మార్చి 2వ తారీఖున వేలాదిమంది అంగన్వాడీలు విజయవాడకు తరలి వచ్చారని తెలిపారు. అయితే మహిళలని చూడకుండా అర్ధరాత్రి అత్యంత కిరాతకంగా పోలీసులు వారిని అరెస్టు చేసి దూర ప్రాంతాలకు తరలించా రని ఇంత దుర్మార్గంగా అంగన్వాడీ మహిళల మీద రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిదని సుధాకర్ వాపోయారు.రాష్ట్ర మంత్రులతో అధికారులతో సిఐటియు రాష్ట్ర నాయకత్వం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం చర్చలు జరిపిన ఫలితంలేకపోయిందన్నారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత చిన్న చూపుతో ఉన్నారని ఇది దారుణమని అన్నారు.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి అంగన్వాడీల వేతనాలు పెంచాలని వారి సమస్యలు పరిష్కరించాలని సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మైలవరం ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆర్ఆర్ వి పుష్పకుమారి, ఎల్.పద్మ, ఝాన్సీ, పంచాక్షరి, రమాదేవి, కవిత, రాజేశ్వరి, తదితరు లు పాల్గొన్నారు.

# ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు

–శిక్షణ ముగించుకొన్నవారికి ధ్రువపత్రాలు అందజేత





**మైలవరం,మార్చి 31 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్, విజయవాడ చాప్టర్ సౌజన్యం తో గత నాలుగు రోజులుగా రెండు బ్యాచ్ లకు జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి.నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్స్ కాలేజీ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి సమన్వయంతో, ఎన్ ఎస్ ఎఫ్ విజయవాడ చాప్టర్ వారి సహకారంతో ఐదుగురు నిపుణులైన హైదరాబాద్ ట్రైనర్స్ ఎస్ బాబురావు,జి సహదేవ్, ఆర్ తేజస్వి, డి.మనోజ్, మెహర్ సింగ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది.విద్యార్థులకు ఇంటర్వ్యూస్ ని ఎలా ఎదుర్కోవాలి, గ్రూప్ డిస్కషన్స్, కాలేజ్ నుంచి కార్పొరేట్, వర్క్ ప్లేస్ ఎథిక్స్ అనే అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది.నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్స్ కాలేజీ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి మాట్లాడుతూ ఎన్ స్ ఎఫ్ స్కాలర్షిప్ పొందిన రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో (ఆంధ్ర యూనివర్సిటీ – విశాఖపట్నం, జె ఎన్ టి యూ – కాకినాడ, నాగార్జున యూనివర్సిటీ – గుంటూరు, సిద్దార్థ యూనివర్సిటీ – విజయవాడ, పి వి పి ఎస్ ఐ టి, ఆర్ వి ఆర్ జె సి –గుంటూరు, ఎస్ ఆర్ కే ఆర్ – భీమవరం, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్)చదివే విద్యార్థులు సుమారు 100మంది ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిక్షణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్.వెంకటరత్నం, నార్త్ సౌత్ ఫౌండేషన్ విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎఫ్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులు ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణతో వారికి ఉద్యోగం పొందడానికి అవసరమైన నైపుణ్యాలు నేర్చుకొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ గుర్తింపు పొందిన ట్రైనర్స్ ఆధ్వర్యంలో శిక్షణ పొందడం ద్వారా క్యాంపస్ కి విచ్చేసే కంపెనీల లో ఉద్యోగాలు పొందడం సులభం అవుతుంది అని చెప్పారు.కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షణ ముగించుకొన్నవారికి ధ్రువపత్రాలను కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి , డా. కె. అప్పారావు, ఎస్.వెంకటరత్నం, ట్రైనర్స్ అందజేశారు.

# కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీసు స్టేషన్ లో పేలుడు ఘటనపై స్పందించిన హోం మంత్రి అనిత

● కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి ● పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశం







**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొంటూ, వెంటనే స్పందించిన మంత్రి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఎస్ఐ దుర్గాంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా సహా ఇతర సిబ్బందికి తక్షణం మెరుగైన వైద్య చికిత్స అందించాలని మంత్రి ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారిని విజయవాడలోని ఆస్పత్రికి తరలించి ప్రత్యేక వైద్యం అందించాలని అధికారులను సూచించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఘటనకు సంబంధించి సమగ్ర నివేదికను సేకరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.

# పేదరిక నిర్మూలనకు పి 4 దోహదం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో పి 4 మొదటి వార్షికోత్సవాలు..





**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** సమాజంలో పేదరికం నిర్మూలనకు పి4 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందనీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో పి 4 ( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ ) మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పి ఫోర్ సభ్యులతో పలు అంశాలపై ఎమ్మెల్యేలను మాట్లాడారు. పి 4 ద్వారా మార్గదర్శిలు బంగారు కుటుంబాలను లోతుగా అధ్యయనం చేసి వారికి కావలసిన సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ సమాజంలో ఉన్న పేద ప్రజలకు పాఠశాల, కళాశాల ఫీజులు చెల్లింపు, తదితర ఏదో రకమైన సహాయం అందించి ఆదుకోవాలన్నారు. ఇతరులకు సహాయం చేయాలంటే పెద్ద వ్యాపారవేత్తలు కావలసిన అవసరం లేదని మనసున్న మనిషిగా ఉంటే చాలని స్పష్టం చేశారు. సమాజానికి మన వంతు బాధ్యతగా ఎంతో కొంత సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ సేవా పురస్కార గ్రహీతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎండిఓ విష్ణు ప్రసాద్, ప్రొఫెషనల్ మణికంఠ రావు,పి 4 మార్గదర్శిలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

–మండల అధికారులు అవగాహన

**విస్సన్నపేట,మార్చి 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామ సచివాలయం ప్రాంగణంలో పౌర హక్కుల దినోత్సవంను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఎస్ఐ అర్జున రాజులు ఘనంగా నిర్వహించారు. పౌర హక్కులు అంటే లింగం జాతి మతం లేదా ఇతర వ్యక్తిగత లక్షణాలతో సంబంధం లేకుండా కులమత రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్క పౌరుడికి ప్రభుత్వం కల్పించే సమానత్వపు హామీలు మరియు వివక్ష నుండి రక్షణ జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛ వాక్ స్వాతంత్రం చట్టం ముందు సమానత్వం మరియు ప్రభుత్వ సేవలను పొందే హక్కును కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ హక్కులన్నీ సమాజంలో వివక్షను నిరోధించి ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడతాయని చెప్పారు. సమానత్వం రక్షణ వ్యక్తిగత స్వేచ్ఛ రాజకీయ భాగస్వామ్యం నందు ఓటు హక్కు మరియు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనే హక్కు చట్టపరమైన రక్షణ న్యాయపరమైన విచారణ హక్కులను తెలియజేశారు. భారతదేశంలో పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1955 అంటరానితనాన్ని ప్రోత్సహించటం చట్ట విరుద్ధమని శిక్షకు పాత్రులు అవుతారని భారత రాజ్యాంగం నందు పొందుపరచిన విధంగా ప్రాథమిక హక్కులు మనకు కల్పించబడ్డాయని పౌరులకు సమానత్వం స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులు మనందరికీ ఉన్నాయని




పౌర హక్కుల దినోత్సవం ద్వారా వ్యక్తిగత గౌరవాన్ని మరియు సమాజంలో సమాన అవకాశాలను ప్రతి ఒక్కరూ పొందటం చట్టపరమైన రక్షణ ద్వారా అమలు చేయబడటం కుల వివక్ష లేని సమాజం కోసం రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించడానికి మా ద్వారా పౌర హక్కుల దినోత్సవం ను మీ అందరి మధ్య మనమందరం జరుపుకోవడం సంతోషకరంగా ఉన్నదన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188